


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 56, పేజీలు - 08

బుధవారం, జులై 30, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత మాకు చెప్పలేదు

### లోక్ సభ వేదికగా మోదీ ప్రకటన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశారు. పాకిస్థాన్ మళ్లీ ఎలాంటి కుయుక్తులకు పాల్పడినా 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతుందని, దుశ్చర్యలకు తెగబడితే దీటుగా బదులిస్తామని ఆయన హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రవాదులను మట్టుబెడుతున్నామని ఆయన వెల్లడించారు. 'ఆపరేషన్

2లో..

## మోదీకి దమ్ముంటే ట్రంప్ ఓ అబద్ధాల కోరు అని పిలవాలి

### - ఆపరేషన్ సిందూర్ పై రాహుల్ విమర్శలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పార్లమెంటు సమావేశాల్లో 'ఆపరేషన్ సిందూర్'పై జరుగుతున్న చర్చలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ ఆపరేషన్ ప్రధానంగా ప్రధాని మోదీ వ్యక్తిగత ప్రతిష్ఠను

2లో..

## నాగార్జున సాగర్‌లో అద్భుతం

### - 18 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దాదాపు 18 ఏళ్ల తర్వాత నాగార్జున సాగర్ జలాశయంలో అద్భుతం జరిగింది. ఈ ఏడాది జులై పూర్తయ్యే నాటికే నాగార్జున సాగర్ లో పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుంది. దీంతో తెలంగాణ మంత్రులు 14 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. జులైలోనే నాగార్జున సాగర్ నిండటం 18 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి

2లో..

## ఏనుగుల బీభత్సంపై పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు

### వాట్సాప్ సాయంతో చెక్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తమిళనాడు, ఏపీ సరిహద్దు గ్రామాలవాసులకు ఏనుగులు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రజలను ఏనుగుల గుంపు తెగ ఇబ్బంది పెడుతోంది. సోమల మండలం కొత్తూరులో ఏనుగుల గుంపు దాడి చేయటంతో ఇటీవల ఓ రైతు చనిపోయిన సంగతి తెలిసిందే. ఇక తిరుమల శ్రీవారి దర్శనం కోసం భక్తులు నడిచి వెళ్లే శ్రీవారిమెట్టు మార్గంలోనూ ఏనుగుల సంచారం భక్తులను కలవరపెడుతోంది. శ్రీవారిమెట్టు పంప్ హౌస్ వద్ద మంగళవారం 11 ఏనుగులు సంచరించినట్లు డ్రోన్ కెమెరాతో టీటీడీ సిబ్బంది గుర్తించారు. ప్రజలపై దాడులు చేయడమే కాకుండా పంట పొలాలకు నష్టం కలిగిస్తూ ఏనుగులు రైతులను కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.
ఈ క్రమంలోనే ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అటవీశాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన పవన్ కళ్యాణ్ చిత్తూరు, తిరుపతి జిల్లాలలో

2లో..

# కాలుష్య రహితంగా హైదరాబాద్

## సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం

- కాలుష్యకారక పరిశ్రమలన్నీ ఓఆర్ఆర్ బయటకు తరలించండి
- వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ కు ప్రత్యేక దృష్టి
- మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కోర్ సిటీ ఏరియాలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని ఆదేశించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. కాలుష్య రహితంగా మార్చే ప్రణాళికలతో పాటు పాతబస్తీ మెట్రో విస్తరణ పనులు, మూసీ రివర్ ఫ్రంట్, మిరాలం ట్యాంక్ ప్రాంతాన్ని పర్యాటక అభివృద్ధి వంటి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

### హైదరాబాద్‌ను కాలుష్య రహిత




### నగరంగా మార్చాలి

హైదరాబాద్ మహానగరాన్ని కాలుష్య రహితంగా మార్చడంతో పాటు 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆ ప్రణాళికలు రూపొందించడంలో ఆయా మహానగరాల్లో ఎదురవుతున్న సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. 'నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర

2లో..

## ఆ ఒక్క ఫోన్ కాల్‌తో పాక్‌పై యుద్ధాన్ని నిలిపివేశాం

- ఆపరేషన్ సిందూర్ పై చర్చ సందర్భంగా లోక్ సభలో హోంమంత్రి ప్రసంగం
- తనకు అడ్డుపడుతున్న ప్రతిపక్ష సభ్యులకు కౌంటర్ ఇచ్చిన షా
- పాకిస్థాన్ తో మీరు చర్చలు జరుపుతారా అంటూ ప్రశ్న
- ఆపరేషన్ మహదేవ్ వివరాలను పార్లమెంట్ లో వెల్లడించిన హోంమంత్రి



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పహల్గామ్ లో చోటు చేసుకున్న ఘటనలపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రకటన చేశారు. నిండు సభలో దీనిపై ఆయన మాట్లాడారు. పహల్గామ్ నరమేధం అనంతరం చోటు చేసుకున్న పరిణామాలన్నింటినీ ఒక్కటొక్కటిగా ప్రస్తావించారు. ఈ క్రమంలో ప్రతిపక్షాలపై ఘాటు విమర్శలనూ సంధించారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా

2లో..

## బీజేపీ నా ఇల్లు.. వారి నుంచి పిలుపు రాలేదు

- రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు
- ఇతర పార్టీల నుంచి తనకు ఆహ్వానం రాలేదన్న రాజాసింగ్
- బీజేపీ అధికారంలోకి రావాలనేది ప్రతి కార్యకర్త కోరిక అని వ్యాఖ్య
- ఢిల్లీ పెద్దలు పిలిచాక ఎందుకు రాజీనామా చేశానో చెబుతానని వెల్లడి



2లో..

## బీసీ బిల్లు సాధన కోసం మూడు రోజుల దీక్ష

### - తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీసీ బిల్లు సాధన కోసం మూడు రోజులపాటు దీక్ష చేయడానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్ణయం తీసుకున్నారు. బీసీ బిల్లు ప్రాముఖ్యత చాటి చెప్పేందుకు ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటలపాటు దీక్ష చేపడతానని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకుని నిరాహారదీక్ష చేస్తామన్నారు. ఒకవేళ పర్మిషన్ ఇవ్వకుంటే ఎక్కడ కూర్చుంటే అక్కడే నిరాహారదీక్షకు సిద్ధమని స్పష్టంచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన కోసం 72 గంటలు దీక్ష చేశాను. అప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తుచేసుకున్నారు.

### ఢిల్లీకి అఖిలపక్షం తీసుకెళ్లాలి

హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్

2లో..

## ఉత్తమ్‌పై కోమటిరెడ్డి అసహనం

2లో..

- ఉత్తమ్ టైంకి రాలేదని అలిగిన కోమటిరెడ్డి
- సాగర్ గేట్లు ఓపెన్ చేసే కార్యక్రమానికి ఉత్తమ్ డుమ్మా

2లో..



## అమరావతి క్వాంటం వ్యాలీ ప్రయోజనాలు అందుకోండి

### సింగపూర్ పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు పిలుపు



సింగపూర్ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సింగపూర్ లో మూడోరోజు పర్యటిస్తున్న సీఎం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు. అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. అలాగే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని

2లో..

## త్వరలో వైసీపీ కొత్త యాప్

### - సినిమా చూపిస్తామని జగన్ వార్నింగ్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ నేతలతో సమావేశం అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన నుదుటన బొట్టుతో రావడం చాలా మందిని ఆశ్చర్య పరిచింది. పూజల్లాంటివి ఏమైనా చేసిన తర్వాత పురుషులు ఇలా బొట్లు పెట్టుకుంటారు.
లేకపోతే ఆలయానికి వెళ్లినప్పుడు పెట్టుకుంటారు. ఇతర సందర్భాల్లో పెట్టుకోవడం తక్కువ. కానీ అలా ఆలయానికి లేదా పూజలు చేసి రావడం ఉండదు. అందుకే ఆయన బొట్టు ప్రత్యేకంగా అందరి దృష్టిని

3లో..



## ఆక్రమణల నుంచి పార్కుకు విముక్తి

### - 2 వేల గజాల పార్కు స్థలంలో కబ్జాలు తొలగించిన హైడ్రా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రేవంత్ సర్కార్ తీసుకువచ్చిన హైడ్రా పని తీరుపై ఎక్కడ చూసినా ప్రశంసల వర్షం కురుస్తోంది. హైడ్రా వచ్చిన తర్వత తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టేవారు ఆక్రమణలకు పాల్పడుతున్న వారు భయంతో ఒణికిపోతున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ

3లో..



## ఖమ్మం మంత్రులకు సీఎం కుర్చీపైనే గురి

- కాంగ్రెస్ పార్టీ అనిశ్చితి మొదలైంది
- ఖమ్మం సభలో రామచందర్ రావు



ఖమ్మం (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పనిచేసుకోనివ్వకుండా ఖమ్మం, నల్గొండ జిల్లాల మంత్రులు అడ్డుపడుతున్నారంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కామెంట్స్ చేశారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా బహిరంగ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా ఖమ్మంలోని ముగ్గురు మంత్రులయితే సీఎం కుర్చీ ఎప్పుడు గుంజుకుందామనే పనిలోనే ఉన్నారంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడటంతో రామచందర్ రావు ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఖమ్మం జిల్లాలో ఒక్క రోజు పర్యటనలో భాగంగా కూసుమంచిలోని శివాలయంలో పూజలు నిర్వహించి పర్యటన ప్రారంభించారు. ఖమ్మంతో పాటు కొత్తగూడెంలో పర్యటించిన

3లో..

# ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత మాకు చెప్పలేదు

మహదేవ్' చేపట్టి ఉగ్రవాదులను ఏరివేస్తున్నట్లు చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో చర్చకు సమాధానంగా మోదీ ప్రసంగించారు. కాల్పుల విరమణలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాత్రను ప్రధానమంత్రి తోసిపుచ్చారు. ఉగ్రవాదులను హతమార్చినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్' ఆపాలని ప్రపంచంలో ఏ నేత మనకు చెప్పలేదని ఆయన అన్నారు. మే 9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తనతో ఫోన్‌లో మాట్లాడారని, పాక్ భారీ దాడి చేయబోతోందని హెచ్చరించారని వెల్లడించారు. అలా జరిగితే పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని జేడీ వాన్స్‌కు స్పష్టం చేశానని అన్నారు. పాకిస్థాన్‌కు ఎవరు సాయం చేసినా చూస్తూ ఊరుకునేది లేదని తేల్చి చెప్పామని అన్నారు. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెబుతామని చెప్పానని, చెప్పినట్లుగానే పాక్‌కు ఎప్పటికీ గుర్తుండిపోయే సమాధానం ఇచ్చామని ప్రధానమంత్రి అన్నారు. పాక్ డీజీఎం అర్ధరాత్రి ఫోన్ చేసి 'ఆపరేషన్ సిందూర్' ఆపాలని కోరితేనే నిలిపివేసినట్లు స్పష్టం చేశారు. మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే పహల్గామ్ దాడి చేశారని మండిపడ్డారు. ఆ తర్వాత మన సైన్యం పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లి 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిందని గుర్తు చేశారు. ప్రపంచ దేశాలు 'ఆపరేషన్ సిందూర్'ను సమర్థించాయని, పాకిస్థాన్ వైపు మూడు దేశాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'ను కాంగ్రెస్ పార్టీ తప్పుబట్టడం శోచనీయమని ప్రధానమంత్రి అన్నారు. మీడియా హెడ్‌లైన్‌లలో వచ్చేందుకు కొందరు నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు మీడియా హెడ్‌లైన్‌లలో ఉంటారేమో కానీ ప్రజల మనసుల్లో ఉండలేరని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌ను కాంగ్రెస్ వెనుకేసుకు రావడం దౌర్భాగ్యమని ఆయన అన్నారు. పైలట్ అభినందన్ పాక్‌కు చిక్కినప్పుడు కూడా కాంగ్రెస్ ఇలాగే మాట్లాడిందని, కానీ ఆయనను సురక్షితంగా తీసుకువచ్చామని గుర్తు చేశారు. భారత సైనిక శక్తిపై తమకు పూర్తి నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నారు.

## మోదీకి దమ్ముంటే ట్రంప్ ఓ అబద్ధాల కోరు అని పిలవాలి

కాపాడుకోవడానికే నిర్వహించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ భద్రత కంటే వ్యక్తిగత ఇమేజ్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన పరోక్షంగా విమర్శించారు. తన విమర్శల పరంపరను కొనసాగిస్తూ, భారత-పాకిస్థాన్ ఘర్షణ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన సంచలనాత్మక వ్యాఖ్యలపై ప్రధాని మోదీ మౌనం వహించడాన్ని ప్రశ్నించారు. భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ తన ఘనతే అని, అందుకోసం వాణిజ్యాన్ని ఒక సాధనంగా ఉపయోగించానని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను మోదీ ఎందుకు ఖండించడం లేదని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన ట్రంప్‌ను 'అబద్ధాలకోరు' అని మోదీ ప్రకటించాలని గాంధీ సూటిగా సవాల్ విసిరారు. ఒక దేశాధినేత మన వ్యవహారాల్లో వ్యాఖ్యలు చేసినప్పుడు భారత ప్రభుత్వం స్పందించకపోవడం ఆశ్చర్యకరమని గాంధీ అన్నారు.

దీంతో పాటు, పాకిస్థాన్ జనరల్ ఆసిమ్ మునీర్‌తో డొనాల్డ్ ట్రంప్ సమావేశం కావడంపై కూడా రాహుల్ గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జనరల్ ఆసిమ్ మునీర్‌కు పహల్గామ్ ఉగ్రదాడితో సంబంధం ఉందని ఆరోపిస్తూ, అలాంటి వ్యక్తిని ట్రంప్ కలిసినప్పుడు ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ఆదీశారు. దేశ భద్రతకు సంబంధించిన ఇలాంటి సున్నితమైన అంశాలపై ప్రధాని ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారంపై ఇండోనేషియాలోని భారత రక్షణ శాఖ అటాషే కెప్టెన్ శివకుమార్ చేసిన కీలక వ్యాఖ్యలను కూడా రాహుల్ గాంధీ ప్రస్తావించారు. పాకిస్థాన్ సైనిక స్థావరాలను లేదా వారి వైమానిక రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకోకుండా కొన్ని 'రాజకీయ నాయకత్వ పరిమితులు' అడ్డుకున్నాయని, అందువల్లే భారతదేశం కొన్ని విమానాలను కోల్పోయిందని శివకుమార్ పేర్కొన్నట్లు గాంధీ గుర్తుచేశారు. ఈ వ్యాఖ్యలు దేశ భద్రతపై రాజకీయ నాయకత్వం పాత్ర గురించి తీవ్ర ప్రశ్నలు లేవనెత్తాయని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు.

# నాగార్జున సాగర్‌లో అద్భుతం

కావడం విశేషం. ఈ మేరకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 13, 14 గేట్లను ఎత్తి నీరు విడుదల చేశారు. మొత్తం 8 గేట్లు 8 ఫీట్లు పైకి ఎత్తి 68 వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేశారు. 10, 11, 12, 13, 14, 15, 16, 17 గేట్లు ఎత్తారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో సాగర్‌ప్రాజెక్టు నిండు కుండలా మారిందని అధికారులు తెలిపారు.ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరద కారణంగా నాగార్జునసాగర్ జలాశయం నిండు కుండగా మారింది. నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకుంది. ఈ మేరకు సాగర్ క్రస్ట్ గేట్లు తెరుచుకున్నాయి. జులైలోనే నాగార్జున సాగర్ నిండటం 18 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొని.. నాగర్జున సాగర్ నుంచి 14 క్రస్టేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. సాధారణంగా ప్రతి ఏటా ఆగస్టులో సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంటుంది. అయితే ఈసారి మహారాష్ట్ర, కర్ణాటక సహా రాష్ట్రంలోనూ భారీ వర్షాల వల్ల జలాశయానికి భారీగా ఇన్ ఫ్లో కొనసాగుతోంది. ఇక నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 586.60 అడుగులకు చేరుకుంది.నాగార్జున సాగర్‌క్రస్టేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన తర్వాత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రసంగించారు. సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రాజెక్టును అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పునాది వేశారని ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ఆయన కుమార్తె ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ పూర్తి చేసి ప్రారంభించారని తెలిపారు. ఈ జలాశయం ద్వారా 26లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతోందన్నారు. తెలంగాణ వరి పండించడంలో రికార్డు స్థాయిలో ఉందని మంత్రి ఉత్తమ్ సంతోషం వ్యక్తం చేశారు. ఖరీఫ్ పంటకు కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటును అందిస్తోందని స్పష్టం చేశారు. మరోవైపు ఎగువ నుంచి వస్తున్న వరదతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ప్రియదర్శిని జూరాల జలాశయానికి లక్షా 25 వేల క్యూసెక్కులు ప్రవాహం వస్తుండగా 14 గేట్లు ఎత్తి లక్షా 26 వేల 630 క్యూసెక్కుల నీటిని దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేశారు అధికారులు.

# బీజేపీ నా ఇల్లు.. వారి నుంచి పిలుపు రాలేదు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కమలం పార్టీ తన పార్టీ అని, అది తన ఇల్లుగా భావిస్తానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. కొన్ని వారాల క్రితం బీజేపీకి రాజీనామా చేసిన రాజాసింగ్ తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడారు. తనకు ఇతర ఏ పార్టీ నుంచి ఆహ్వానం రాలేదని, బీజేపీ పిలిస్తే వెళతానని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రతి కార్యకర్త సంవత్సరాలుగా ఆశతో ఉన్నారని, కానీ ప్రతిసారి కొన్ని తప్పుల వల్ల పార్టీకి నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనతో సహా కొందరు నాయకుల వల్ల తప్పులు జరిగి ఉండవచ్చని, అందుకే పార్టీ అధికారంలోకి రాలేకపోయిందని అన్నారు. ఇలాంటి విషయాలను ఢిల్లీ పెద్దలకు చెప్పడానికి తాను రాజీనామా చేశానని స్పష్టం చేశారు.నేడో రేపో తనను కేంద్ర పెద్దలు పిలిచి మాట్లాడనున్నారని, వారిని కలిసినప్పుడు తాను ఎందుకు రాజీనామా చేశానో వారికి చెబుతానని ఆయన అన్నారు. ఏదేమైనా బీజేపీ తన ఇల్లు అని, కేంద్రం పెద్దలు రమ్మంటే ఎప్పుడైనా వెళతానని (పార్టీలో తిరిగి చేరడం) రాజాసింగ్ తెలిపారు. తనను పార్టీ నుంచి ఎవరూ బయటకు పంపించలేదని, తానే వెళ్ళానని ఆయన చెప్పారు. హరీశ్ రావు తనను కలిసి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించినట్లు జరిగిన ప్రచారాన్ని రాజాసింగ్ కొట్టి పారేశారు. బీఆర్ఎస్ లేదా కాంగ్రెస్ నాయకులు తనతో సంప్రదింపులు జరపలేదని, జరపబోరని ఆయన స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా హరీశ్ రావు, కేటీఆర్‌లతో సంబంధాలు ఉన్నప్పటికీ వారు తనను ఆహ్వానించలేదని అన్నారు. పార్టీని బలోపేతం చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు, ఆర్థిక వనరులు ఎలా సమకూర్చుకోవాలనే అంశంపై కాంగ్రెస్ బిజీగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఇక వారు తన గురించి ఎందుకు ఆలోచిస్తారని వ్యాఖ్యానించారు. తాను హిందూవాదినని, కాబట్టి వారికి తన అవసరం లేదని అన్నారు. వారికి కావాల్సింది మజ్లిస్ అని విమర్శించారు. తాను తెలంగాణ శివసేన బాధ్యతలను తీసుకోనున్నట్లు వచ్చిన వార్తలను కూడా ఆయన కొట్టిపారేశారు. తాను శివసేన లేదా జనసేన లేదా టీడీపీలోకి వెళతారని సామాజిక మాధ్యమాలలో ప్రచారం జరిగిందని, కానీ ఆ పార్టీలు బీజేపీతోనే కలిసి ఉన్నాయనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. "నేను రాజీనామా చేసిన సమయంలోనే ఓ మాట స్పష్టంగా చెప్పాను. రాజాసింగ్ బీజేపీలో ఉన్నా లేకపోయినా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఒక సైనికుడిగా ఉంటానని చెప్పాను. యోగి ఆదిత్యనాథ్, జేపీ నడ్డా, అమిత్ షా చేస్తున్న మంచి పనులకు ప్రచారం చేయడానికి మేం ముందుంటాం. ఇదే విషయాన్ని రాజీనామా చేసిన విషయంలో చెప్పాను. ఇప్పుడు కూడా చెబుతున్నాను" అని అన్నారు.

## భార్య, పిల్లలను వదిలేసి ట్రాన్స్ జెండర్‌తో సహజీవనం

జగిత్యాల, : జగిత్యాలలో విచిత్ర ఘటన చోటుచేసుకుంది. భార్య, ఇద్దరు పిల్లల్ని వదిలేసి రాజశేఖర్ అనే వ్యక్తి దీపు అనే ట్రాన్స్ జెండర్‌తో సహజీవనం చేస్తున్నాడు. ఈ విషయం తెలిసిన భార్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమె ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. దీంతో కుటుంబ సభ్యులు ట్రాన్స్ జెండర్‌తో కలిసి ఉన్న రాజశేఖర్‌ను తన ఇంట్లోనే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గదికి తాళం వేసి తదనంతరం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## రైల్వే స్టేషన్‌లో తప్పిన పెను ప్రమాదం

పెద్దపల్లి,: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో మంగళవారం పెద్ద ప్రమాదం తప్పింది. స్టేషన్ లో 3వ ప్లాట్ ఫాంపై ఆగి ఉన్న గూడ్స్ రైలుపై విద్యుత్ హైటెన్షన్ వైరు తెగిపడగా.. బొగ్గులో నుండి నిప్పురవ్వలు రావడంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. బొగ్గు లోడ్ తో ఉన్న గూడ్స్ రైలు కాకుండా ప్యాసింజర్ రైలుపై హైటెన్షన్ తీగలు పడి ఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని ప్రయాణికులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

# ఏనుగుల బీభత్సంపై పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు

ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్న నేపథ్యంలో గ్రామాలలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఏనుగుల గుంపు పంట పొలాలను ధ్వంసం చేయడంతో పాటుగా, ఓ రైతును దాడి చేసి చంపేయటంపైనా పవన్ చర్చించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఏనుగుల గుంపు సంచారం. పొలాలు ధ్వంసం చేసిన ఘటనపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 11 ఏనుగులు (4 పిల్లలు) గుంపుగా తిరుగుతూ కళ్యాణి డ్యామ్ సమీపంలోని సత్యసాయి ఎస్టీ కాలనీ దగ్గర పొలాలు, తోటలు తొక్కివేశాయని అధికారులు పవన్ కళ్యాణ్‌కు వివరించారు. డ్రోన్ ద్వారా ఏనుగుల గుంపు కదలికలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో ఏనుగులు ఎటువైపు వెళ్తున్నాయనేదీ గమనించడానికి డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించాలని అలాగే అవి వెళ్ళే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రామాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు. గ్రామాలవారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలని.. ఏనుగుల సంచారం గురించి వాట్సాపు గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు ముందస్తు హెచ్చరికలు పంపించాలని ఆదేశించారు. ఏనుగుల కదలికలు, హెచ్చరిక సందేశాలు పంపించే విషయంపై డి.ఎఫ్.ఓ. కార్యాలయాలు, పి.సి.సి.ఎఫ్. కార్యాలయం పర్యవేక్షించాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని అటవీ శాఖ అధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

# కాలుష్య రహితంగా హైదరాబాద్

డీపీఆర్‌లు తయారు చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని, నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని నిఘా పెట్టాలని చెప్పారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు సహించేది లేదు

'హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా, మురుగు నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా, సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బోర్డు తమకున్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలి.'అని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. 'ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేలా కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలి. పాతబస్తీలో మెట్రో పనులకు అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున అక్కడ మెట్రో పనులు వేగవంతం చేయాలి. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యాన్ని సహించేది లేదు.'అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలి

'కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలి.'అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. 'మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ప్రత్యేకత కలిగిన ఒక ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలి. నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల్లో పురోగతిపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో టూరిజం ప్లాజా నిర్మించాలి'అని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆ ఒక్క ఫోన్ కాల్‌తో పాక్‌పై యుద్ధాన్ని నిలిపివేశాం

పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగంపైనున్న ఉగ్రవాద శిబిరాలను భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్, తాజాగా నిర్వహించిన ఆపరేషన్ మహదేవ్ కు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు అమిత్ షా. రెండు రోజుల్లోనే ఆపరేషన్ సింధూర్ నిలిపివేయడానికి గల కారణాలను కూడా సభకు వివరించారు.మే 10వ తేదీన భారత్- పాకిస్తాన్ దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో జరిగిన సంప్రదింపుల తరువాతే ఆపరేషన్ సింధూర్ ను నిలిపివేశామని అమిత్ షా తెలిపారు. తాము చేపట్టిన దాడుల్లో పాకిస్తాన్ ఆర్మీ ప్రధాన స్థావరాలను కోల్పోయిందని, యుద్ధాన్ని నిలిపివేయడానికి మించి మరో ఆప్షన్ లేకుండా పోయిందని అన్నారు. దీనితో రాజీ ప్రయత్నాలు చేపట్టిందని, డీజీఎంఓ స్థాయిలో సంప్రదింపులు నిర్వహించిందని అమిత్ షా వివరించారు. ఈ వివరణతో ఆయన.. అమెరికా డొనాల్డ్ ట్రంప్ నోటికి తాళం వేసినట్టయింది. తాను జోక్యం చేసుకోవడం వల్లే ఈ రెండు దేశాలు కూడా కాల్పుల విరమణ ప్రకటించాయని పదేపదే చెప్పుకొంటోన్న విషయం తెలిసిందే.

మే 10వ తేదీన సాయంత్రం 5 గంటలకు భారత సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్ కు పాకిస్తాన్ డీజీఎంఓ నుండి కాల్ వచ్చిందని అమిత్ షా వివరించారు. ఆ తర్వాత భారత్- పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌కు శాంతిని కోరుకోవడం తప్ప వేరే మార్గం లేదని వ్యాఖ్యానించారు.పహల్గామ్ దాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల మూలాలను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ నేత పీ చిదంబరం చేసిన వ్యాఖ్యలపై అమిత్ షా తీవ్రంగా స్పందించారు. వారు పాకిస్తాన్ నుండి వచ్చారనడానికి తమ వద్ద గట్టి ఆధారాలు ఉన్నాయని అన్నారు. దాడి చేసినవారు పాకిస్తానీ జాతీయులని చెప్పడానికి ప్రభుత్వం వద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. తమ వద్ద ఉగ్రవాదుల ఓటరు గుర్తింపు నంబర్లు ఉన్నాయని అమిత్ షా తేల్చి చెప్పారు. అమాయక పర్యాటకులపై కాల్పులు జరపడానికి ఉపయోగించిన రైఫిల్స్, కార్ట్రిడ్జ్‌లు పాకిస్తాన్‌లో తయారయ్యాయని అన్నారు.

దీనికి సంబంధించిన బలమైన సాక్ష్యాధారాలు ఉండటం వల్ల ఈ ఘాతుకానికి పాకిస్తాన్ పై అంతర్జాతీయ స్థాయిలో చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని వివరించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన వారిని జాతీయ దర్యాప్తు సంస్థ గతంలో అరెస్టు చేసిందని హోం మంత్రి పేర్కొన్నారు. హతమైన ఉగ్రవాదుల మృతదేహాలను శ్రీనగర్‌కు తీసుకువచ్చినప్పుడే ముగ్గురినీ గుర్తించినట్లు నిర్ధారించారు. పహల్గామ్ దాడి స్థలం నుండి స్వాధీనం చేసుకున్న కార్ట్రిడ్జ్ కేసింగ్‌లను ముందుగానే ఫోరెన్సిక్ పరీక్షకు పంపించామని షా వెల్లడించారు. శ్రీనగర్‌లోని దచిగామ్ ఎన్‌కౌంటర్‌లో మరణించిన సులేమాన్ షా అలియాస్ హషీం ముసా, మరో ఇద్దరు ఉగ్రవాదులు ఏప్రిల్ 22వ తేదీ నాటి పహల్గామ్ ఉగ్రవాద దాడిలో పాల్గొన్నారని అమిత్ షా స్పష్టం చేశారు. మిగిలిన ఇద్దరికీ ఉగ్రవాదులు జీబ్రాన్, హమ్జా ఆఫ్ఘనీలకూ ఉగ్రవాద కార్యకలాపాలతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయని వివరించారు.

# బీసీ బిల్లు సాధన కోసం మూడు రోజుల దీక్ష

క్లబ్‌లో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి మనం ఎలాగైనా బీసీ బిల్లు సాధించుకోవాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తున్న వారి అజెండా బీసీలకు రాజ్యాధికారం రావడం. బీసీ బిల్లు సాధనలో చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి వెళ్లి పోరాటం చేయాలి. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ధర్నా కార్యక్రమంలో కేవలం బిహార్ అసెంబ్లీ ఎన్నికల స్టంట్ మాత్రమే. బీసీ బిల్లు విషయంలో కాంగ్రెస్ అసలు విషయాన్ని పక్కనపెట్టి, సాగదీత ధోరణిని పాటిస్తుంది.

### తమిళనాడు కోర్టుకు వెళ్లి సాధించుకుంది

బీసీలకు రిజర్వేషన్లపై బీజేపీ సైతం పోరాటం చేయడం లేదు. 2018 పంచాయతీ రాజ్ సవరణ చట్టాన్ని సవరణ చేస్తూ తెలంగాణ జాగృతి చేసిన డిమాండ్ తో తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసింది. ఇదే అంశంలో తమిళనాడులో గవర్నర్ జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి మరీ తీర్పు తెచ్చుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ అంశంపై కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదు. బీజేపీతో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఒప్పందంతోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుకు వెళ్లే యోచన చేస్తలేదు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలంటే తెలంగాణ ప్రభుత్వం మొదట సుప్రీంకోర్టులో కేసు వేయాలి.

### పొన్నం వ్యాఖ్యలపై సెటైర్లు

గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తే సానుకూల తీర్పు వచ్చింది. మేం ధర్నా చేస్తాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలిన మంత్రి పొన్న ప్రభాకర్ అంటున్నారు. అలా చేయడానికి ఇదేమైనా సత్రం భోజనమా.? తెలంగాణ ప్రభుత్వం తరపున అధికారికంగా అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత వారిపై ఉంది. కనీసం అఖిలపక్షం ఢిల్లీకి రావాలని రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అన్ని రాజకీయ పార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం లేఖలు రాయాలి.మంత్రి పొన్నం ప్రభాకర్ భాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం డ్రామా చేస్తోంది. నిజంగానే బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ ఈ అంశంపై కోర్టులో కేసు వేయాలి. బీసీ సీఎం అని బీజేపీ చెబుతోంది. ముందు వారికి బీసీలపై చిత్తశుద్ధి లేదు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా శూన్యం.

# ఉత్తమ్‌పై కోమటిరెడ్డి అసహనం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై సహచర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. అధికారిక కార్యక్రమంలో పాల్గొనేందుకు గాను ఎయిర్‌పోర్టుకు సకాలంలో రాకపోవటంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గంట సేపు వెయిట్ చేసేలా చేస్తారా అంటూ హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి అలిగి వెళ్లిపోయారు. ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే మంగళవారం నాగార్జున సాగర్ గేట్లు ఎత్తే అధికారిక కార్యక్రమం షెడ్యూల్ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్, అడ్లూర్ లక్ష్మణ్ పాల్గొనాల్సి ఉంది.షెడ్యూల్ ప్రకారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , అడ్లూరి లక్ష్మణ్ ఉదయం 9 గంటలకే బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. నిజానికి 8.40కే ఎయిర్‌పోర్టు నుంచి హెలికాప్టర్‌లో నాగార్జున సాగర్ బయల్దేరాల్సి ఉంది. అయితే ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 10 గంటల వరకు కూడా ఎయిర్‌పోర్టుకు రాలేదు. తమను ఉదయం 9 గంటలకే ఎయిర్‌పోర్టుకు రావాలని చెప్పిన ఉత్తమ్.. ఇంత ఆలస్యంగా ఎలా వస్తారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఉత్తమ్ ఆలస్యంపై ఆగ్రహించిన కోమటిరెడ్డి.. బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచే అలిగి తన నివాసానికి వెళ్లిపోయారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి లేకుండానే ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ హెలికాప్టర్‌లో నాగార్జునసాగర్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ ఘటన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రుల మధ్య సమన్వయ లోపాన్ని, అంతర్గత విభేదాలను మరోసారి బహిర్గతం చేసింది.

### నాగార్జునసాగర్ గేట్లు ఓపెన్

ఇక నాగార్జునసాగర్ గేట్ల ప్రారంభోత్సవం షెడ్యూల్ ప్రకారమే జరిగింది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, స్థానిక ఎమ్మెల్యే జయవీర్ రెడ్డితో కలిసి నాగార్జునసాగర్ 13వ నంబర్ గేటును ఎత్తి నీటిని కిందకు విడుదల చేశారు. 18 ఏళ్ల తర్వాత జూలై నెలలో నాగార్జునసాగర్ గేట్లు తెరవడం ఇదే తొలిసారి. సాధారణంగా సాగర్ గేట్లు ఆగస్టు చివరిలో లేదా సెప్టెంబర్‌లో మాత్రమే తెరచుకుంటాయి. ఈసారి భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో జూలైలోనే గేట్లు తెరిచారు. గతంలో, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో 2006, 2007 సంవత్సరాలలో జులైలోనే సాగర్ గేట్లు తెరుచుకున్నాయి. ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు జులైలో గేట్లు తెరవడం విశేషం. జలాశయంలో నీటిమట్టం పూర్తిస్థాయికి చేరుకోవడంతో, కృష్ణా డెల్టా పరిధిలోని ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయడానికి ఈ గేట్లను తెరిచారు. సాగర్ గేట్లు తెరవడంతో దిగువ ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమరావతి క్వాంటం వ్యాలీ ప్రయోజనాలు అందుకోండి

2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు పొందటంతో పాటు పరిశోధనలకూ ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలంగా 20కి పైగా పాలసీలను అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. పారిశ్రామిక అనుకూల విధానాలతో పాటు పెట్టుబడులకు ఉన్న అవకాశాలను రౌండ్ టేబుల్ వేదికగా ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణ, ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### ఏపీ గ్రోత్ ఇంజిన్ గా విశాఖ

నగరాభివృద్ధి, వాణిజ్య సదుపాయాలు, మౌలిక వసతుల రంగాల్లో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సింగపూర్‌కు చెందిన కెప్పెల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లిమ్ యాంగ్ వియ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. సింగపూర్ లో మూడో రోజు పర్యటనలో భాగంగా సీఎం వివిధ పారిశ్రామిక దిగ్గజ కంపెనీలతో బేటీ అయ్యారు. అమరావతి నగర అభివృద్ధిలో కెప్పెల్ భాగస్వామ్యంపై ప్రధానంగా ఇరువురి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రాభివృద్ధి కోసం విశాఖను గ్రోత్ ఇంజిన్‌గా మార్చే లక్ష్యంతో ఐటీ, వాణిజ్యం, గృహ నిర్మాణ రంగాల్లో ప్రాజెక్టుల అభివృద్ధికి కెప్పెల్‌ను ఆహ్వానించారు.

### జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం లక్ష్యం

అమరావతి నగర అభివృద్ధి, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, పరిశ్రమల రంగం అభివృద్ధి, మౌలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్ట్ మెంట్ కార్పోరేషన్ (జీఐసీ) సంస్థ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ బ్రాన్ యోతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం, స్థిరమైన పెట్టుబడులపై ప్రణాళికల రూపకల్పనపై చర్చించారు. వైద్య, విద్య, పట్టణ ప్రణాళిక, పౌర సదుపాయాలు వంటి రంగాల్లో జీఐసీ పెట్టుబడులు పెట్టేలా అనువైన వాతావరణం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆయా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం స్పష్టం చేశారు.

### ఫుడ్ ప్రాసెసింగ్‌పై విల్మర్ ఆసక్తి

అలాగే, విల్మార్ ఇంటర్నేషనల్ సంస్థ గ్రూప్ హెడ్ రాహుల్ కలేతో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశంలో ఫుడ్ ప్రాసెసింగ్, ఎడిబుల్ ఆయిల్స్, అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. రైతులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్‌లో సహకరించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా విల్మర్ టెక్నాలజీ అందుకు ఆసక్తి వ్యక్తం చేసింది.

### సింగపూర్ ప్రభుత్వం నుంచి కీలక ప్రకటన

సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్దంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఏపీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు.

### ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైంది

వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్ సీ లెంగ్ కు ఎక్స్ వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్ తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు.

### మంత్రి లోకేశ్ సమక్షంలో టెజరాక్ట్, యూట్యూబ్ అకాడమీలతో ఎంఓయూ

ఆంధ్రప్రదేశ్ లో సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం క్రియేటర్ అకాడమీని స్థాపించడానికి రెండు ప్రధాన సంస్థలతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ షాంగ్రీలా హోటల్ లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్ ప్రెసిడెంట్ తేజ ధర్మ, వైస్ ప్రెసిడెంట్-ఏపీఏసీ గౌతమ్ ఆనంద్, ఏపీ ప్రభుత్వం ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సృజనాత్మక కంటెంట్ తయారీ కోసం ఏపీ ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేస్తుంది. పాఠ్యాంశాలు, శిక్షణా కార్యక్రమాలకు గూగుల్ సంస్థ వనరులు, సాంకేతికత, నైపుణ్యాలను అందించనుండగా, టెజారాక్ట్ సంస్థ ఫిజికల్ సెటప్, నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది.

# 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలి

సిర్పూర్, : బెజ్జూర్ మండలానికి 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ ను కోరారు. మంగళవారం కాగజ్‌నగర్ కు వచ్చిన కమీషనర్ నూ ఎమ్మెల్యే కలిశారు. 2015లో ఆస్పత్రి మంజూరైనప్పటికీ అది శిలాఫలాకానికే పరిమితమైందని అన్నారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించి కొత్త ఆస్పత్రి నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## అయ్యప్ప అలయంలో

# ఉత్తర నక్షత్ర వేడుకలు

కోరుట్ల, : జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు 18, 51, 108 ప్రదక్షిణలు చేశారు. అర్చకులు అశోక్ శర్మ, శుక్ల సాగర్ శర్మ నేతృత్వంలో పంచామృత అభిషేకం, అష్టోతర పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదం పంపిణీ జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఖమ్మం మంత్రులపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు

ఖమ్మం, : ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు. ఎప్పుడూ సీఎం కుర్చీ గుంజుకుందామనే ఉంటుంది కానీ ప్రజల గురించి ఆలోచించరని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఇక్కడ ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి జరిగింది ఏంటని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో పర్యటనకు సంబంధించి అనేక కేంద్రాలు ఉన్నాయని.. కానీ ఏ మంత్రి పట్టించుకోవడం లేదన్నారు.

## ఏజెన్సీకి గోదావరి జలాలు ఇవ్వాలి



ఇల్లందు, : ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన ప్రాంతాలకు, నీటి సదుపాయం లేని మైదాన ప్రాంతాలకు గోదావరి జలాలను అందించాలని, రాజీవ్ సాగర్ ఎలైన్మెంట్ ప్రకారం నిర్మాణం చేపట్టి, రీడిజైను ముందున్న ప్రకారం నిర్మాణం చేయాలని గోదావరి జలాల సాధన కమిటీ కన్వీనర్ గుమ్మడి నర్సయ్య కోరారు. ఈమేరకు సెక్రెటేరియట్ లో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. 2005లో శంకుస్థాపన చేసిన ప్రకారం దుమ్ముగూడెం ప్రాజెక్ట్ నిర్మించాలని కోరారు. ప్రాజెక్ట్ డిజైన్ మార్చి జిల్లాకు చుక్కనీరు అందకుండా చేశారని ఆరోపించారు.

## కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ గా అప్పారావు

కొత్తగూడెం,: కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ గా అప్పారావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో సబ్ రిజిస్ట్రార్ గా పనిచేసిన వేణుమాధవ్ గత ఏప్రిల్ నుంచి సెలవులో ఉన్నారు. అప్పటి నుంచి గత వారం వరకు కిరణ్ బాధ్యతలు నిర్వర్తించారు. ఇటీవల కిరణ్ కూడా లీవ్ పై వెళ్లడంతో అప్పారావును కరీంనగర్ నుంచి ఇక్కడికి బదిలీ చేశారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు అండగా నిలవాలి

భద్రాచలం, స్థానిక ఎన్నికల్లో బీసిలకు అండగా నిలవాల్సిన భాధ్యత అందరిపై ఉందని టీపీసీసీ జనరల్ సెక్రటరీసెక్రరటరీ నాగా సీతారాములు అన్నారు. మంగళవారం సుజాతనగర్ లోని తన నివాసంలో ఆయనను బీసీ ఐక్యవేదిక, బీసీ జాతీయ సలహాదారులు మిట్టపల్లి సాంబయ్య ఆధ్వర్యంలో బీసీ నాయకులు కలిశారు. ఆయనను టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీతారాములును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

ఇల్లందు, : పెనుబల్లి మండలం సీతారాంపురం గ్రామ శివారులో మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. డీసీఎం వ్యాన్ ను వెనక నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో పలువురికి గాయాలు కలిగాయి. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బ తినడంతో పాటు కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి గాయాలయ్యాయి అని స్థానికులు తెలిపారు. ఆస్పత్రికి తరలించారని చెప్పారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### పెద్దవంగర ప్రెస్ క్లబ్ మండల

## అధ్యక్షుడిగా కుమ్మరి రామ్మూర్తి

వరంగల్ ఈస్ట్, : పెద్దవంగర మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కుమ్మరి రాంమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడు పల్లపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్త కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. రాంమూర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని, అందరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా ప్రయత్నిస్తానన్నారు.

## విద్యార్థి మృతి.. ఎస్ఎఫ్ఐ నాయకుల ధర్నా

వరంగల్ వెస్ట్, : తొర్రూరు పట్టణ కేంద్రంలోని అభ్యాస్ ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి ఎలుకల మందు తాగి మరణించిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పాఠశాల ఎదుట మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. విద్యార్థి మృతికి గల కారణాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఆకాష్, మహేష్, వంశీ, ప్రవీణ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



డోర్నకల్, : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మూల మర్రి తండాలో డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. 60 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వర్షాకాల వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం తండా వాసుల నిరసన

పాలకుర్తి, : జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట మంగళవారం మిషన్ భగీరథ నీళ్ల కోసం గిరిజనుల ధర్నా నిర్వహించారు. పాలకుర్తి మండల దుబ్బతండా జి లో మిషన్ భగీరథ నీళ్ళు రాక తండా వాసులు ఇబ్బంది పడుతున్నారు. గత 10 రోజుల నుండి త్రాగునీటి కి ఇబ్బంది పడుతున్నామని, తక్షణమే అధికారులు స్పందించి గ్రామానికి నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## డంపింగ్ యార్డును తలపిస్తున్న రహదారి

వర్ధన్నపేట,: వరంగల్ పట్టణంలోని రామన్నపేటలో రెండు నెలల క్రితం రోడ్డు వేయడం కోసం తవ్వారు. అయితే ఈ రోడ్డు పక్కనే మట్టి ని పోయడం వల్ల డంపింగ్ యార్డును తలపిస్తోంది. మున్సిపల్ అధికారులు పనులను చేయించకపోవడంతో తవ్వి వదిలేసిన కారణంగా విపరీతమైన దోమలు వస్తున్నాయని, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

## మధ్యాహ్న భోజన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

జనగామ, : వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో కలెక్టర్ సత్య శారద మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నెక్కొండ హైస్కూల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిర్వాహకులు సరైన భోజనం అందించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వహకులను మార్చాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయుల పని తీరు సక్రమంగా లేదని చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విద్యార్థులు ఏకగ్రాతతో చదవాలి

నారాయణఖేడ్, : నాగల్ గిద్ద మండలంలోని మోర్గి ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని ఎస్సై కాశీపురం రామకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకోవాలి, ఉత్తమ ఫలితాలు సాధించాలని చదువుపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా వసతి గృహంలో మొక్కలు నాట్టారు. ఈ కార్యక్రమంలో నాగల్ గిద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, హాస్టల్ వార్డెన్ రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్‌లో ఘనంగా నాగుల పంచమి

సంగారెడ్డి, : నారాయణఖేడ్ నియోజకవర్గంలో మంగళవారం నాగుల పంచమి పండగను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. భక్తిశ్రద్ధలతో పుట్టకు పూజలు నిర్వహించారు. నారాయణఖేడ్ పట్టణంలోని రైతు బజార్ లో ఉన్న పుట్ట వద్ద నాగేశ్వర ఆలయంలో, సంగమేశ్వరాలయంలో మహిళలు, యువతులు చిన్నారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఒకరినొకరు పసుపు బొట్టు ఇచ్చుకున్నారు.

## కంగ్టి సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకట్ రెడ్డి




జహీరాబాద్, : కంగ్టి మండల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా వెంకట్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సిర్గాపూర్‌లో ఎస్ఐగా పని చేసిన ఆయన పదోన్నతితో కంగ్టికి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించనని, సర్కిల్ పరిధిలో పేకాట, గంజాయి, లైసెన్స్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటానన్నారు.

## రోడ్డు కోసం తండా వాసుల నిరసన

పటాన్‌చెరు, : కంది మండలం వడ్డెనగూడ తండావాసులు రోడ్డు కోసం మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు గతంలో 312 నుంచి 355 సర్వే నెంబర్లలో దారి ఉండేది. కొందరు రైతులు ఈ దారిని ముసి వేయడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. రెవెన్యూ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.

## నారాయణపేట జిల్లాలో వింత ఆచారం.. నాగుల పంచమిన తేళ్లతో ఆటలు

నారాయణపేట, : నారాయణపేట జిల్లా కేంద్రం సమీపంలోని కందుకూరులో అనాదిగా ఓ వింత ఆచారం కొనసాగుతూ వస్తోంది. మంగళవారం నాగ పంచమిన అందరూ పుట్టలో పాలు పోసి నాగదేవతను ఆరాధిస్తారు. కానీ ఇక్కడ మాత్రం తేళ్లతో ఆడుకుంటారు. ఏటా శ్రావణ శుద్ధ పంచమిన ఇక్కడి కొండమేశ్వరీదేవిని కొలుస్తూరు. ఈ సందర్భంగా తేళ్ల విగ్రహాలకు పూజలు చేస్తారు.

## అదుపు తప్పిన బైక్.. వ్యక్తికి తీవ్ర గాయాలు

ఆలంపూర్, : కుక్కను తప్పించబోయి ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన మంగళవారం అలంపూర్ నియోజకవర్గంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం వెంకటాపురం స్టేజి సమీపంలో శాంతినగర్ నుండి బైక్ పై వెంకటాపురంకు వస్తున్న క్రమంలో భారత్ పెట్రోల్ బంకు సమీపంలో కుక్క ను తప్పించబోయి బైకు అదుపుతప్పింది. ఈ ఘటనలో ల్యాబ్ టెక్నీషియన్ నజీర్ కు తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన 108 లో కర్నూలు హాస్పిటల్ కు తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలకు గాయాలు

వనపర్తి, : వనపర్తి జిల్లా ఆత్మకూరుకు చెందిన వినోద్ రెడ్డి, నందిని దంపతులు మంగళవారం హైదరాబాదు నుంచి కారులో స్వగ్రామానికి వస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. బాలానగర్ (ఎం) లోని పెద్దాయపల్లి చౌరస్తా వద్ద ఆగి ఉన్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను పోలీసులు షాద్‌నగర్ ఆసుపత్రికి తరలించారు.

## నారాయణపేట జిల్లాలో వింత ఆచారం.. నాగుల పంచమిన తేళ్లతో ఆటలు

మక్తల్, : నారాయణపేట జిల్లా కేంద్రం సమీపంలోని కందుకూరులో అనాదిగా ఓ వింత ఆచారం కొనసాగుతూ వస్తోంది. మంగళవారం నాగ పంచమిన అందరూ పుట్టలో పాలు పోసి నాగదేవతను ఆరాధిస్తారు. కానీ ఇక్కడ మాత్రం తేళ్లతో ఆడుకుంటారు. ఏటా శ్రావణ శుద్ధ పంచమిన ఇక్కడి కొండమేశ్వరీదేవిని కొలుస్తూరు. ఈ సందర్భంగా తేళ్ల విగ్రహాలకు పూజలు చేస్తారు.

## పిచ్చి మొక్కలు తొలగింపు



గద్వాల్, : వనపర్తి పట్టణ మున్సిపాలిటీ 1వ వార్డు రాయిగడ్డ వీధిలో ఉన్న కంప చెట్లు, పిచ్చి మొక్కలను కాంగ్రెస్ నాయకుడు మండ్ల దేవన్న నాయుడు ఆధ్వర్యంలో జెసిబి సాయంతో తొలగించారు. వర్షాకాలంలో వీటి వల్ల విషసర్పాలు సంచరించే ప్రమాదం ఉందని కాలనీవాసులు తెలిపారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశంతో మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ స్పందించి చర్యలు తీసుకున్నారు.

## చిట్యాలలో కారు దగ్ధం

సూర్యాపేట,: చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఉదయం ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న షిఫ్ట్ కారు ఇంజిన్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. గమనించిన ప్రయాణికులు వెంటనే బయటకు దిగి ప్రాణాపాయం తప్పించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకున్నారు. అయితే కారు పూర్తిగా కాలిపోయింది.

## త్వరలో వైసీపీ కొత్త యాప్

ఆకర్షించింది.

### పార్టీ తరపున యాప్

పీఏసీ భేటీలో జగన్ కీలక ప్రకటనలు చేశారు. పార్టీ తరపున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ వేధింపులు, అన్యాయం జరిగినా వెంటనే యాప్?లో నమోదు చేయొచ్చునని తెలిపారు. తగిన ఆధారాలను కూడా యాప్?లో అప్?లోడ్ చేయొచ్చునని కంప్లైంట్ ఆటోమేటిగ్గా మన డిజిటల్ సర్వర్?లోకి వస్తుందన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫిర్యాదులను పరిశీలిస్తామని.. ఫిర్యాదులను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయమని భరోసా ఇచ్చారు.

### చంద్రబాబు నాటిందే చెట్టవుతుంది

చంద్రబాబు ఏదైతే నాటారో అదే చెట్టవుతుందని రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆరోపించారు. పార్టీ సీనియర్ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారన్నారు. ఇదే సాంప్రదాయం కొనసాగితే టీడీపీలో అందరూ జైలుకెళ్లాల్సిందేనని హెచ్చరించారు. మిథున్?రెడ్డి అరెస్ట్ బాధాకరమని రాష్ట్రంలోని అంశాలకు మిథున్?రెడ్డికి ఏం సంబంధం ఉందన్నారు. మిథున్ రెడ్డి తండ్రి పెద్దిరెడ్డి ఆ శాఖను చూడలేదని, కేవలం వేధించాలన్న ఉద్దేశంతో తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. చంద్రబాబు కంట్లో చెవిరెడ్డి నలుసులా మారాడని అందుకే తప్పుడు కేసు పెట్టి చెవిరెడ్డిని అరెస్ట్ చేశారన్నారు. చెవిరెడ్డి కొడుకును కూడా జైల్లో పెట్టాలని కుట్ర పన్నారన్నారు. నందిగం సురేష్ సాధారణ స్థాయి నుంచి ఎంపీగా ఎదిగారు –గట్టిగా ప్రశ్నిస్తున్నాడని 191 రోజులు జైల్లో పెట్టారు. కాకాణిపై కూడా అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. ఇప్పుడు మళ్లీ మాజీ మంత్రి అనిల్?పై తప్పుడు కేసు పెట్టారన్నారు.

### లేని అక్రమాలు చూపి కేసులు

లేని అక్రమాలు చూపి తప్పుడు కేసులు పెడుతున్నారు – పార్టీలో క్రియాశీలకంగా ఉన్నవారిపై కేసులు పెడుతున్నారని ప్రజల తరపున ప్రశ్నించకుండా చేయాలనేదే బాబు ఉద్దేశమని జగన్ అన్నారు. రాష్ట్రంలో అసలు పరిపాలనే కనిపించడం లేదన్నారు. సూపర్ సిక్స్ సహా ఏ హామీ అమలు చేయలేదని, పాలనలో ఘోర వైఫల్యం చెందారు కాబట్టే ఈ తప్పుడు కేసులు అని ఆరోపించారు. మాజీ మంత్రి రోజాపై తీవ్రంగా దుర్భాషలాడారు బీసీ మహిళ, జడ్పీ ఛైర్ పర్సన్ హారికపై నేరుగా దాడులు చేశారన్నారు. వైసీపీలో ఉన్న మహిళలకు ఆత్మగౌరవం ఉండదా అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. నల్లపరెడ్డిపై హత్యాయత్నమే లక్ష్యంగా దాడులు చేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లలేకపోతున్నారు – ఏకంగా సీఐ గన్ చూపి భయపెట్టే ప్రయత్నం చేశారు– కొంతమంది పోలీస్ అధికారులు అవినీతిలో భాగస్వామ్యం అయ్యారని ఆరోపించారు.

## ఆక్రమణల నుంచి పార్కుకు విముక్తి

స్థలాల కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడం ఆలస్యం వెంటనే రంగంలోకి దిగి ఫిర్యాదు అందిన ప్రాంతానికి వెళ్లి పరిశీలిస్తోంది. అక్రమాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయితే చాలు వెంటనే వారి భరతం పడుతోంది. ప్రభుత్వ స్థలాలు, ఆస్తులన పరిరక్షణతో పాటుగా నగరంలోని చెరువుల పరిరక్షణ బాధ్యత కూడా హైడ్రా మీదనే ఉంది. ఈక్రమంలో తాజాగా హైడ్రా మూసాపేటలో 2 వేల గజాల పార్కు స్థలాన్ని అక్రమార్కుల చెర నుంచి కాపాడి అందరి ప్రశంసలు పొందుతుంది.అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై కొరడా ఝుళిపిస్తోన్న హైడ్రా తాజాగా మంగళవారం హైదరాబాద్‌లోని మూసాపేట, ఆంజనేయనగర్‌లో ఉన్న ఆక్రమణలు తొలగించింది. యాసిన్ అనే వ్యక్తి పార్కు స్థలంపై కన్ను వేసి దాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేయసాగాడు. ఈక్రమంలో యాసిన్ రోడ్డుకు ఒకవైపు టెంట్ సామాన్ల దుకాణం నిర్వహించసాగాడు. ఇక దుకాణానికి ఎదురుగా ఉన్న 2 వేల గజాల పార్కు స్థలంలో టెంట్ సామాన్లు, సౌండ్ సిస్టమ్ మెటీరియల్, జనరేటర్ల రిపేరింగ్ తదితర వ్యాపార కార్యక్రమాలకు వినియోగించేవాడు. దీని గురించి గతంలో జీహెచ్ఎంసీ, పోలీసులకు ఫిర్యాదు చేసిన లాభం లేకపోయింది. ఈక్రమంలో హైడ్రా వ్యవస్థ ఏర్పాటు అయిన తర్వాత పార్కు స్థలం ఆక్రమణ గురించి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా బృందం ఘటనా స్థలాన్ని పరిశీలించించింది. హుడా లేఔట్ ప్రకారం రెండు వేల గజాలను పార్కు కోసం కేటాయించిన స్థలంగా హైడ్రా అధికారులు నిర్ధారించారు. కబ్జా చేసి నిర్మించిన టెంట్ హౌజ్‌ను హైడ్రా అధికారులు మంగళవారం కూల్చి వేశారు. గతంలో ఈ పార్కు అభివృద్ధికి రూ.50 లక్షలు విడుదల చేసింది జీహెచ్ఎంసీ. ఈ మొత్తంతో పార్కు చుట్టూ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన వారిని కబ్జాదారులు అడ్డుకున్నారు. ఈక్రమంలో స్థానికులు ఇటీవల పార్కు కబ్జా గురించి హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా దీని మీద విచారణ చేసి కబ్జాలు తొలగించింది. ఇనుప తీగతో ఫెన్సింగ్ వేసింది. ఈక్రమంలో లే ఔట్ ప్రకారం పార్కును అభివృద్ధి చేయాలంటూ స్థానికుల డిమాండ్ చేస్తున్నారు.

## ఖమ్మం మంత్రులకు సీఎం కుర్చీపైనే గురి

అనంతరం భద్రాచలంలో రాత్రివేళ బస చేయనున్నారు.ఈ సందర్భంగా ఖమ్మంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో అనిశ్చితి నెలకొందని అందుకే ముఖ్యమంత్రో, స్థానిక నాయకులో కాకుండా ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి పాదయాత్ర చేపడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రికి అడ్డుగా ఖమ్మం మంత్రులు, నల్గొండ మంత్రులు ఉన్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలనకు వాళ్లు అడ్డుతగులుతున్నారని, అందుకే స్థానిక సంస్థలు దగ్గర పడటంతో మీనాక్షి నటరాజన్ రావాల్సి వచ్చారంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ బేషరతుగా మద్దతు ఇచ్చిందని కానీ అందులో ముస్లింలకు కూడా రిజర్వేషన్లు కల్పించడాన్ని తప్పుబడుతున్నామని రామచందర్ రావు పేర్కొన్నారు. ఈబీసీలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయని మరి బీసీ రిజర్వేషన్లలు మళ్లీ ఎందుకు అంటూ ఆయన ప్రశ్నించారు. ఈ రిజర్వేషన్లతో బీసీలకు నష్టం వాటిల్లితుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఏర్పడ్డ ఎరువుల కొరతపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఎరువుల కోసం వ్యవసాయ కార్యాలయాల వద్ద క్యూలో నిల్చోవాల్సిన పరిస్థితి దాపరించిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న రైతులకు యూరియా కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి కూడా సరిపడా అందించామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన 19 నెలల్లోనే ప్రజలు మళ్లీ తిరస్కరించే పరిస్థితి వచ్చిందంటూ ఆయన విమర్శలు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

బెల్లంపల్లి, : బెల్లంపల్లి మండలం పెద్దబూద శివారులోని సాయిబాబా ఆలయ సమీపంలో బైక్ ను ఢీకొన్న ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైనట్లు తాళ్ల గురిజాల ఎస్సై రామకృష్ణ మంగళవారం తెలిపారు. చంద్రవెల్లికి చెందిన మేడి వినయ్ బెల్లంపల్లికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది.

రామకృష్ణను మెరుగైన చికిత్స కు మంచిర్యాలకు తరలించారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## చికిత్స పొందుతూ వివాహిత మృతి

మంచిర్యాల,: లక్షెటిపేట మండలంలోని అంకతిపల్లి గ్రామానికి చెందిన మౌనిక (29) వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఎనిమిదేళ్ల క్రితం వివాహం అయినా ఆమె గత రెండు నెలల నుంచి తల్లి గారి ఇంటి వద్ద ఉంటుంది. ఈ నెల 24న ఇంటి ఆవరణలో పురుగుల మందు తాగింది. మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్, అక్కడి నుంచి హైదరాబాద్ కు తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది.

## జీవితంపై విరక్తితో యువకుడు ఆత్మహత్య

చెన్నూరు, : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద గుర్తు తెలియని పురుగుల మందు తాగి బూసినేని బాలకృష్ణ (26) ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్ఐ వెంకన్న గౌడ్ మంగళవారం తెలిపారు. సిర్పూర్ మండలానికి చెందిన బాలకృష్ణ డిగ్రీ పూర్తి చేసి పని లేకుండా ఇంటి వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలో పని చూసుకునేందుకు హైదరాబాద్ వెళ్తానని చెప్పి ఈనెల 26న పురుగుల మందు సేవించాడు. వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

### పెంచికల్ పేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల

## సందర్శించిన ఎమ్మెల్యే

ఆసిఫాబాద్, : కొమురంభీం ఆసిఫాబాద్‌జిల్లాలో ఉత్తమ పీఎం శ్రీ పాఠశాలగా ఎంపికైన పెంచికల్ పేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను మంగళవారం సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు సందర్శించారు. అభినందించారు. రూ. 18 లక్షలు కేంద్రం మంజూరు చేయగా, అదనంగా రూ. 15 లక్షలు పొందనున్నట్టు తెలిపారు. విద్యార్థులకు పాఠం చెబుతూ చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంకుఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తీశ్వరాలయంకుఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు.
అనంతరం గురు దక్షిణామూర్తి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనం, స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నారాయణన్ మాట్లాడుతూ జీ ఎస్ ఎల్ వీ - ఎఫ్ 16 రాకెట్ ఉపగ్రహాన్ని కక్షలోకి పంపుతున్నామన్నారు. మంగళవారం కౌంట్ డౌన్ ప్రారంభమై బుధవారం సాయంత్రం నింగిలోకి దూసుకెళ్తుదన్నారు. ఈ రాకెట్ విజయవంతం కోసం శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూజల నిర్వహించామని వి. నారాయణన్ తెలిపారు.

## దొంగతనం పాల్పడిన వ్యక్తి అరెస్టు



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** 27 లక్షల సొత్తు స్వాధీనం రాత్రిపూట తాళం వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న సునీల్ అనే నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి సుమారు 27 లక్షల విలువ గల 248.7 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు మూడు మోటార్ సైకిల్ ను శ్రీకాళహస్తి వన్ టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం నిందితుడి అరెస్ట్ వివరాలను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు వివరించారు. ఇళ్ళల్లో దొంగతనాల పై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా నిఘా పెంచామన్నారు. ఈ క్రమంలో నెల్లూరుకు చెందిన మీదూరి సునీల్ మంగళవారం సాయంత్రం సమయంలో నెల్లూరులోనే పెన్నా నది బ్రిడ్జి దగ్గర సీఐ గోపి సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఇతని పై పలు పోలీస్ స్టేషన్లో 28 కేసులు ఉండి జైలుకు కూడా వెళ్లడం జరిగింది. ఇతని పై నెల్లూరు టు టౌన్ పోలీస్ స్టేషన్లో డిసి షీట్ కూడా నమోదయి ఉంది అని తెలిపారు. ఇతను జల్సా లకు అలవాటు పడి రాత్రిపూట దొంగతనాలు చేస్తున్నాడని తెలియజేశారు. దొంగను చాకచక్యంగా పట్టుకున్న శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ సీఐ డీ.గోపి, తొట్టంబేడు ఎస్సై రామాంజనేయులు, మరియు సిబ్బంది జె హేమాద్రి, ఈ శంకరయ్య, జి అరుణ్ కుమార్, కే భరత్,టి బాబు, కే బాలకృష్ణ, ఈ గంగాధర్,కే చటర్జీ లను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి( నేర విభాగం) నాగభూషణం, శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి పాల్గొన్నారు.

## సమస్యలను పరిశీలించిన కమీషనర్, తహసీల్దార్

**- రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలపై సమీక్ష**



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని సుతారిగూడ గ్రామాన్ని పురపాలక సంఘం కమీషనర్ స్వామి నాయక్, మేడ్చల్ తహసీల్దార్ భూపాల్, డీఈ దుర్గాప్రసాద్ సందర్శించారు. రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా పరిశీలించారు.
సుతారిగూడ గ్రామంలో ఇప్పటికీ పలు అభివృద్ధి పనులు అవసరమని గుర్తించి తక్షణమే ప్రారంభించాలని కిందిస్థాయి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశ్ ముదిరాజ్ , చింతల భాస్కర్, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు చింతల లావణ్య, హరిబాబులు పాల్గొన్నారు.

## ముగిసిన నేషనల్ ఓపెన్ కరాటే

# ఛాంపియన్ షిప్



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పట్టణం లోని లక్ష్మీ గార్డెన్స్ లో నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ ను నిర్వహించారు. డైనమిక్ ఫోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా, కరాటే ఇండియా ఆర్గనైజేషన్, ఆధ్వర్యంలో నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ ను నిర్వహించారు. కరాటే ఛాంపియన్ షిప్ ముగింపు కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా సినీనటుడు డాక్టర్ సుమన్ తల్వార్ హాజరై గెలుపొందిన కరాటే విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ చంపియన్ షిప్ లో వివిధ జిల్లాల నుండి 12 వందల మంది కరాటే స్టూడెంట్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మాస్టర్ సిహెచ్ సాయికుమార్, కార్యదర్శి కే సురేష్, కోశాధికారి యు శ్రీనివాస్, చీఫ్ ఆర్గనైజర్స్ టీ జనార్ధన్, పి శ్రీరాములు, మాస్టర్స్,ఇంద్రసేన, ఎస్ శంకర్,ఏ రాజు, బి లవ కుమార్, 400 మంది బ్లాక్ బెల్ట్ టీం తో పాటు స్పాన్సర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ కనిగిరి లింగం పాల్గొన్నారు

## వేములవాడ శ్రీ సాయిబాబా ఆలయంలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు





**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో నాగుల పంచమి పర్వదినం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే మహిళలు భారీ సంఖ్యలో హాజరై నాగ పూజలు,సంతానమొక్కులు, నాగదోష నివారణ పూజలు నిర్వహించి, నాగదేవతకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సుమారు పదివేల మంది మహిళలు పాల్గొని నాగమ్మ కటాక్షం పొందారు.ఈ వేడుకలను శ్రీ షిరిడి సాయిబాబా సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలో సంస్థ అధ్యక్షులు వారాల దేవయ్య, ఉపాధ్యక్షులు కోనమ్మగారి నాగరాజు, గంప రాజేందర్, కోశాధికారులు కూర రమేష్ పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే తడగొండ కృష్ణస్వామి,ఎంబెరి నరసయ్య,తొగరి వెంకటేష్, భక్తులు సిహెచ్ రామారావు, బాలకిషన్ టీచర్, తిరుపతి, వేములవాడ శంకర్ తదితరులు హాజరై పూజల్లో భాగమయ్యారు.భక్తులతో నిండిన ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో అలరారింది.

## ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలతో

# అర్హులైన నిరుపేదలకు లబ్ధి

- గత ప్రభుత్వం లో ఒక్క రేషన్ కార్డు కూడా జారీ చేయలేదు
- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం
- బోయినిపల్లి మండల కేంద్రంలో " నూతన రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు"పంపిణీ
- నూతన రేషన్ కార్డుల జారీ నిరంతరంగా కొనసాగుతుంది
- జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతన రేషన్ కార్డుల జారీని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మంగళవారం బోయినిపల్లి రైతు వేదికలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

### రేషన్ కార్డు ప్రాముఖ్యతపై కలెక్టర్ వ్యాఖ్యలు

కలెక్టర్ మాట్లాడుతూ, బోయిని పల్లి మండలంలో 1,070 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు, 1,971 కార్డుల్లో కొత్త సభ్యుల చేరిక పూర్తయిందని చెప్పారు. ఈ చర్యతో 6,000 మందికి పైగా పేదలకు రేషన్ సదుపాయం కలుగుతుందని వివరించారు. "రేషన్ కార్డు పేద కుటుంబాలకి అత్యంత కీలక పత్రం. ఎవరైనా అర్హులు దరఖాస్తు చేస్తే పరిశీలించి వెంటనే కార్డు మంజూరు చేస్తాం," అని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు లబ్ధి%-% ఎమ్మెల్యే సత్యం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, పేదల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు.
సన్న బియ్యం సరఫరా ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రూ.500 గ్యాస్ సిలిండర్, పంట రుణ మాఫీ, బోనస్‌లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సౌకర్యాల పెంపు వంటి పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రజిత,స్థానిక తహసిల్దార్ నారాయణ రెడ్డి,ఎం.పి.డీ.ఓ జయశీల,సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాసం ఉత్సాహం - వేణుగోపాల స్వామి ఆలయంలో వాయినాల వేడుక

**- ఘనంగా సుహాసినుల వాయనాలు**





**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** శ్రావణ మాసం ఆధ్యాత్మిక వాతావరణంలో వేములవాడ పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం మహిళలతో కళకళలాడింది.మంగళవారం స్థానిక సుహాసినులు సాంప్రదాయబద్ధంగా వాయినాలు ఇచ్చిపుచ్చుకునే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుహాసినులు ఒకరికొకరు పసుపు,కుంకుమ బొట్లు పెట్టుకుని సంప్రదాయ పద్ధతిలో వాయినాలు ఇచ్చిపుచ్చుకోవడంతో ఆలయ ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది.ప్రతీ శ్రావణ మాసంలో మంగళవారం ఈ వేడుకను జరుపుకోవడం తమ ఆనవాయితీగా కొనసాగుతోందని,భక్తిశ్రద్ధలతో ఈ పండుగను ప్రతీ ఏడాది నిర్వహిస్తున్నామని మహిళలు వెల్లడించారు.

## 18 నెలల పాలనలో విద్యారంగంపై కాంగ్రెస్ వైఫల్యం

- ఏ.ఐ.ఎస్.బి.రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యులు : అతికం రాజశేఖర్ గౌడ్
- ఏఐఎస్బీ సభ్యత్వం నమోదు...! విద్యార్థుల అపూర్వ స్పందన..!!



**కరీంనగర్,(ప్రశ్న న్యూస్)** కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మండలంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ (ఏఐఎస్బి) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. వివిధ కళాశాలల్లో జరిగిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు విస్తృతంగా హాజరై సభ్యత్వం పొందారు.ఈ సందర్భంగా రాష్ట్ర కన్వినింగ్ కమిటీ సభ్యులు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల పాలనలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విద్యార్థులకు స్కాలర్షిప్స్, రీయింబర్స్‌మెంట్ నిధులను ఆలస్యం లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల హక్కుల కోసం ఏఐఎస్బి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని రాజశేఖర్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి సభ్యత్వం తీసుకొని భవిష్యత్తు కోసం ఏఐఎస్బి తో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో విద్యారంగ అభివృద్ధి కోసం పోరాటం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో ఐదు రోజుల వర్క్‌షాప్ సక్సెస్



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మగూడ లోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎఐ సైబర్ సెక్యూరిటీ పై నిర్వహించిన 5 రోజుల వర్క్‌షాప్ కు విశేష స్పందన లభించింది. కంప్యూటర్ సైన్స్ (ఏఐ, ఎంల్) విభాగం వారు ఈ వర్క్ షాప్ ను నిర్వహించారు. రిసోర్సు పర్సన్ గా ఇండియన్ సర్వర్స్ సీఈఓ డి.సాయి సతీష్ హాజరై మాట్లాడుతూ సైబర్ ప్రపంచంలో నేటి సవాళ్లు, ఎ ఐ ఆధారిత సైబర్ భద్రత పరిష్కారాల అవసరం, ఎ ఐ వేగంగా, సమర్థంగా ముప్పులను గుర్తించటం, యూజర్ ప్రవర్తన విశ్లేషణ, ఆటోమేటెడ్ రిస్పాన్స్, రియల్-టైమ్ ఫిషింగ్ డిటెక్షన్, మాల్వేర్ ఎనాలిసిస్, అనామలీ డిటెక్షన్లో ఎ ఐ ఉపయోగాలపురిత అభివృద్ధి, వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం అందడంతో పాటు భద్రతపై అవగాహన పెరిగగుతుందని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నామని, సాంకేతిక విజ్ఞానం వల్ల ప్రపంచాన్ని సురక్షితంగా, అభివృద్ధి దిశగా నడిపించగలమని ఆశిస్తున్నాని కళాశాల కార్యదర్శి జె త్రిశూల్ రెడ్డి తెలిపారు. కళాశాల డైరెక్టర్ డా. ఏ మోహన్ మాట్లాడుతూ, నూతన సాంకేతికజ్ఞానం లో అవగాహన పెంపొందించడంలో నరసింహారెడ్డి కళాశాల విశేష కృషి చేస్తోందని. ఈ ఐదు రోజుల ఎ ఐ, సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్ విద్యార్థులకు ప్రాథమిక అంశాలనుంచి ప్రస్తుత పరిశ్రమ అవసరాల వరకు పూర్తిస్థాయిలో అవగాహనను అందించిందని, టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నిరంతరం ప్రాక్టికల్ స్కిల్స్ అందుకోవాలని తెలిపారు. నరసింహారెడ్డి కళాశాలలో నిర్వహించిన ఐదు రోజుల ఎ ఐ, సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్ విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిందన్నారు. డిజిటల్ యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ భద్రతల ప్రాధాన్యం రోజురోజుకీ పెరుగుతోందని, ఈ తరహా వర్క్‌షాప్లు విద్యార్థులకు ప్రాక్టికల్గా నైపుణ్యాలు అభ్యసించేందుకు, పరిశ్రమ అవసరాలను తెలుసుకునేందుకు సహాయపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ లోకనాథం తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ జె నర్సింహారెడ్డి, కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి , డైరెక్టర్ డా. ఏ మోహన్ , ప్రిన్సిపాల్ డా. ఆర్. లోకనాథం ,ఏఐ ఎంల్ విభాగాధిపతి ప్రొ. వరప్రసాద్ , కోఆర్డినటర్స్ డా. ధరావత్ భద్రు, రూప రాణి వివిధ విభాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు

## రబ్బర్ కంపెనీలో పేలుడు.. తప్పిన పెను ప్రమాదం



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మున్సిపల్ పరిధి పారిశ్రామిక వాడ లోని ఎస్. ఆర్.హెచ్ రబ్బర్ కంపెనీలో పేలుడు సంభవించింది. దీనివలన పెను ప్రమాదం తప్పింది. పైపుల తయారీ సమయంలో సేఫ్టీ వాల్ పనిచేయకపోవడంతో పేలుడు సంభవించింది. దాదాపు 20 మంది కార్మికులు పనిచేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో కార్మికులు భయంతో పరుగులు తీశారు. పేలుడు దాటికి వస్తువులు 150 మీటర్ల దూరం చెల్లాచెదరుగా పడిపోవడంతో పక్క కంపెనీ పాక్షికంగా దెబ్బతింది.వరస ఘటనలు జరుగుతుండడంతో కార్మికుల భద్రతపై కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

## కీసర నూతన ఇన్స్పెక్టర్‌గా
# అర్వపల్లి ఆంజనేయులు బాధ్యతలు



కీసర ( ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఇన్స్పెక్టర్ ల బదిలీలలో కీసర పోలీస్ స్టేషన్ కు నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరిస్తున్న అర్వపల్లి ఆంజనేయులు. తెలంగాణ పోలీస్ శాఖలో బదిలీలలో భాగంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అర్వపల్లి ఆంజనేయులు నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇన్స్పెక్టర్ కీసర మండల ప్రజలు స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలుపుతూ, కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు మంచి సేవలు అందిస్తారని బాధ్యత అయుతంగా పనిచేసే కీసర పోలీస్ స్టేషన్కు మంచి పేరును తెస్తారని, శాంతి భద్రతలను అదుపులో ఉంచి మంచి సమాజం కోసం పాటుపడతారని నాయకులు కార్యకర్తలు ప్రజలు ఆశిస్తున్నాను.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు
# చట్ట రీత్యా నేరం

- స్కానింగ్ సెంటర్ లపై ఆకస్మిక తనిఖీ చేపట్టాలి
- వైద్యాధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి
- కమిటీ ని ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ(ప్రశ్న న్యూస్) కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం-1994 పై నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ డిసిపి రాజమహేంద్ర నాయక్ లు వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లిఖార్జున రావు వివరిస్తూ జిల్లాలో 30 స్కానింగ్ సెంటర్ లు పనిచేస్తున్నాయన్నారు. నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, బోర్డ్ ప్రదర్శించక పోయినా, వాటిపై స్కానింగ్ ధర లు పేర్కొనక పోయినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించామన్నారు. అంతేగాక స్కానింగ్ సెంటర్ లో మొదటి సారి తప్పు చేస్తే 10వేల జరిమానా తో పాటు 1సంవత్సరం జైలు శిక్ష, రెండవసారి తప్పు చేస్తే 50 వేలు జరిమానా 3 సంవత్సరం లు జైలు శిక్ష, మూడవసారి తప్పు చేస్తే 2లక్షలు జరిమానా తో పాటు 5సంవత్సరం లు జైలు శిక్ష ఉంటుందని తెలియజేసామన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు స్కానింగ్ సెంటర్ లపై పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీస్ అధికారులు నిఘా పెంచాలన్నారు. ప్రధానంగా పాలకుర్తి వంటి మారుమూల ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలన్నారు. ఆయుర్వేదిక్ మందులు విక్రయాలలో వైద్యులు ఉండాలని, అనుమతి పొందాలన్నారు. గైనకాలజిస్ట్, రేడియాలజిస్ట్ వైద్యులు స్కానింగ్ సెంటర్ లలో విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరికి ఒక రిపోర్ట్ ఫామ్-ఎఫ్ ద్వారా ప్రతి నెల 5వ తేదీన అందజేయాలన్నారు. స్కానింగ్ వివరాల నివేదికలను ఆన్లైన్ చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎం సి హెచ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్, టిబి ప్రాజెక్టు ఆఫీసర్ కమలహాసన్, ఇమ్మ్యునైజేషన్ ఆఫీసర్ స్వర్ణకుమారి, ఉమెన్స్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

- నాగదేవతకు మహిళల ప్రత్యేక పూజలు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలో మంగళవారం నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన భీమేశ్వర స్వామి ఆలయం, శంకర మఠంలో మహిళల సందడి కనిపించింది. ఈ సందర్భంగా మహిళలు పుట్టలో పాలు పోసి, నైవేద్యం సమర్పించి,నాగదేవతను భక్తి శ్రద్ధలతో ఆరాధించారు. దీవెనలతో చల్లగా చూడాలని ప్రార్థించారు. అనంతరం ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈఓ రాధాబాయి తగిన ఏర్పాట్లు చేశారు.

# కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ జాగృతి పార్టీలో చేరిన చంద్రగిరి యువకులు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ అర్బన్ మండలం,చంద్రగిరి గ్రామానికి చెందిన పూసల వినయ్ కుమార్, మంద అనిల్ కుమార్, గర్రిపెల్లి సాయి ఆధ్వర్యంలో 70 మంది గ్రామస్తులు,యువకులు మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ జాగృతి పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పూసల వినయ్ మాట్లాడుతూ, "కవితక్క నాయకత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో జాగృతి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తాను. గ్రామ గ్రామాన తిరిగి యువకులను, పెద్దలను పార్టీలో చేర్చేందుకు సహాయ శక్తులుగా పనిచేస్తాం. కవితక్క నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో పార్టీ బలోపేతానికి అహర్నిశల కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెర్ల రాజు, చెర్ల అజయ్, బూర శ్రీకాంత్, మాదాసు బబ్లూ, బూర అరవింద్, బూర అంకిత్, బూర జలేందర్, సందెల ప్రణయ్, గుండం వంశీ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా దళితులకు రూ. 12 లక్షలు అందజేయాలి
- గత ప్రభుత్వం హయాంలో కబ్రస్థాన్,వైకుంఠధామాల అసైన్డ్ భూములకు పట్టాలందించాలి
- -డప్పు-చెప్పు వృత్తిదారులకు రూ.4వేలు ఫించన్ ఇవ్వాలి
- ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లాధ్యక్షులు : గజ్జెల లక్ష్మణ్ మాదిగ డిమాండ్
- జిల్లా కలెక్టర్ : పమేలా సత్పతి కి వినతిపత్రం అందజేత





**కరీంనగర్,(ప్రశ్న న్యూస్)** దళితుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాల మేరకు,ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గజ్జెల లక్ష్మణ్ మాదిగ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూఅంబేద్కర్ అభయహస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు మంజూరు చేయాలని,కబ్రస్థాన్, వైకుంఠధామాల పేరుతో స్వాధీనం చేసుకున్న అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చి, హక్కులు కల్పించాలని,డప్పు, చెప్పు వృత్తిదారులకు నెలకు రూ.4 వేలు పింఛను ఇవ్వాలని,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణం పొందిన వారికి సబ్సిడీ విడుదల చేయాలని,ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు రూ.10 లక్షల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదనంగా, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం,ఎస్సీ సబ్ ప్లాన్ కింద దళితవాడల అభివృద్ధి, ఎస్సీ డెవలప్మెంట్ శాఖకు రూ.10 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు 25 శాతం రిజర్వేషన్లు విద్యాహక్కు చట్టం ద్వారా కల్పించాలని, ప్రభుత్వాన్ని ఉద్దేశించి కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రం లో పేర్కొన్నట్లు గజ్జెల లక్ష్మణ్ మాదిగ వెల్లడించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఎలుకపల్లి కుమార్ మాదిగ, మండల అధ్యక్షులు రాగటి వీరయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు నగేష్ మాదిగ, సోషల్ మీడియా కన్వీనర్ దీకొండ రాజబాబు మాదిగ, మహిళా అధ్యక్షురాలు దమ్మగళ్ళ లత మాదిగ, మండల అధ్యక్షులు కనకం రాజయ్య మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ అరకిల్ల సాగర్ మాదిగ, యువజన అధ్యక్షులు దీకొండ కుమారస్వామి మాదిగ తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరుకాపులకు ప్రాధాన్యత ఇవ్వండి : డాక్టర్ కొండ దేవయ్య పటేల్



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరుకాపులకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ప్రధాన రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీల్లో అత్యధిక జనాభా కల్గి రాజకీయంగా ఆయా పార్టీల్లో వేల సంఖ్యలో మున్నూరుకాపు నేతలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. మంగళవారం బర్కతుర లోని సంఘం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరుకాపులను గెలిపించుకునే బాధ్యత సంఘం తీసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు మున్నూరుకాపులు అందిస్తున్న సేవలను గుర్తించి ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలవడగానే ఆయా పార్టీల అధినేతలను కలిసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేయనున్న మున్నూరుకాపు అభ్యర్థుల వివరాలతో కూడిన జాబితాను అందించనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉత్సాహంగా ఉన్న మున్నూరుకాపు నేతలు తమ పేర్లను సంఘ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఒక లక్ష మందితో సంఘం సభ్యత్వాన్ని సేకరించడమే లక్ష్యంగా పటేల్స్ సంఘం కృషి చేస్తుందని తెలిపారు. సభ్యత్వ సేకరణలో సంఘ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదు
## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ( ప్రశ్న న్యూస్)** రామంతపూర్ భగయత్ వెంకట సాయి నగర్ కాలనీ బీరప్ప దేవాలయం వెనకాల లైన్ లో సాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్ట్ ను అధికారులను తప్పుదోవ పట్టించి సాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్టు ను వెయ్యకుండా అడ్డుకుంటున్నారని వెంకట సాయి నగర్ కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసారు. ఈ మేరకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎవరు అభివృద్ధిని అడ్డుకుంటే వారిపైనా న్యాయ పరమైన చర్యలు చేపడతామని అన్నారు . ఇప్పటికే రామంతపూర్ భగయత్ కాలనీలకు కోటి రూపాయలు మంజూరు చేయించి డ్రైనేజీ లైన్లు పూర్తి చేయించామని శాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్టు కూడా త్వరలో శంకుస్థాపన చేసి పనులను పూర్తి చేయిస్తాను అని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వరరావు , సర్వ సత్తయ్య యాదవ్, గోపాల్,ఆర్ .గోవింద్, సీనియర్ పాత్రికేయులు ఏ విజయేందర్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్ గౌడ్, అశోక్, నవీన్, కీర్తి ,చారి, సయ్యద్, చారి , తదితరులు పాల్గొన్నారు.

# స్కిట్ కాలేజ్ పునఃప్రారంభం
## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తి దివంగత మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 1997 లో శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్కిట్ ను ప్రారంభించారు గత వైసీపీ ప్రభుత్వంలో శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మూతపడింది దాన్ని తిరిగి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తిరిగి పున ప్రారంభం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిట్ కళాశాల మా నాన్నగారి కల అని ఈ కళాశాలలో తిరిగి పున ప్రారంభం చేయడం నాకు ఎనలేని అనుభూతిని కలిగించిందని ఈ పున ప్రారంభంలో సహాయ సహకారాలు అందించినటువంటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి స్వామి వారి ఆలయ ఈవో టి బాపిరెడ్డి కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ డైరెక్టర్ని కలిసిన కమిటీ చైర్మన్:ఆనంద్ బాబు



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో రాష్ట్ర శిక్షణ సంస్థ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె.సురేందర్ మోహన్ టిఎంసి ని ప్రారంభించారు. తెలంగాణరాష్ట్రంలో (పాతవి13జిల్లాలు)కొత్తగా ఏర్పడిన "33"జిల్లాలో వ్యవసాయ మార్కెటింగ్ ఇంటిలిజెన్స్ లో ఎం జరుగుతుందో తెలుసుకునేందుకు నిన్న బోయిన్ పల్లి మార్కెట్ లో ఉన్న వ్యవసాయ మార్కెటింగ్ శాఖ శిక్షణ కేంద్రానికి విచ్చేసి, మొదటిగా రెండు జిల్లాలను సెలక్షన్ లో భాగంగా హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాలోని వారికి శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి కె.సురేందర్ మోహన్,మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మి బాయ్,అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు. అలాగే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు మర్యాదపూర్వకంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి కె. సురేందర్ మోహన్ ని కలిశారు. కమిటి తరపున చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు,వైస్ చైర్మన్ దేవేందర్ సభ్యులు డైరెక్టర్ ని సన్మానించారు. ఈకార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ సెక్రటరీ ఎం వేంకన్న,గ్రేడ్ టూ సత్యనారాయణ, గ్రేడ్ త్రీ మహ్మద్ ఖాజా, కమిటీ సభ్యులు నల్లోల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా
# సినారె 94 వ జయంతి వేడుకలు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్, గేయకవి డాక్టర్ సి.నారాయణరెడ్డి (సినారె) 94వ జయంతి వేడుకలు మంగళవారం వేములవాడలో ఘనంగా జరిగాయి. వేములవాడ నృత్యకళానికేతన్ సేవాసంస్థ, రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక కళాసంస్థల సమాఖ్య, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి నేతృత్వం వహించారు. ఆయన ముందుగా సినారె చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా యెల్ల పోశెట్టి మాట్లాడుతూ %-% "సినారె సాహిత్యం,గీతాలు ఎప్పటికీ నిలిచే మాణిక్యాలు. ఆయన ఎంపీ నిధులతో నిర్మించిన కళామందిరం ప్రస్తుతం శిథిలావస్థలో ఉంది. దాన్ని పునరుద్ధరించేందుకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సినారె రాసిన గేయాలను కళాకారులు ఆలపించి,వేదికను కళామయంగా తీర్చిదిద్దారు. ఈ వేడుకలకు ఉత్తర తెలంగాణ కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు,న్యాయ సలహాదారు నేరెళ్ల తిరుమల గౌడ్, కళాకారులు కనపర్తి హనుమాండ్లు,బుర్ర శంకరయ్య,మిద్దె వినీత్, దొంగరి లక్ష్మీరాజ్యం,పుల్కం లచ్చయ్య,కాసారం లక్ష్మణ్, మామిళ్ళ సత్తయ్య, ఎర్ర రవిరాజు, డి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి ఆలయంలో జే ఎన్ టి యు
# ప్రొఫెసర్ సుదర్శన్ రావు



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి ప్రొఫెసర్ సుదర్శన్ రావు, వైస్ ఛాన్సలర్, జే ఎన్ టి యు యూనివర్సిటీ అనంతపురం వారు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థము విచ్చేశారు. వారిని దేవస్థానం డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు.

# ఎన్ఐఈపీఐడీ ని సందర్శించిన డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోయిన్ పల్లిలోని ఎన్ఐఈపీఐడీ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చ్వల్ డిసేబిలిటీస్)లో ఇస్మాయిలీ కమ్యూనిటీ ఆధ్వర్యంలోని అగాఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు నేతృత్వంలో ఏర్పాటు చేసిన పర్యావరణ పరిరక్షణలో భాగంలో మొక్కలు నాటే కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని అగాఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు వారు నిపిడ్తో కలిసి చేపట్టారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో ఇరవై నాలుగు నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో పచ్చదనమే దర్శనమిస్తుంది.నగర ప్రజలు వివిధ ప్రాంతాల్లో పనులు ముగించుకుని కంటోన్మెంట్ మీదుగా వెళ్లే సమయంలో కాలుష్య రహితమైన గాలి పీల్చుకుంటూ సంతోషంగా గమ్యాలకు చేరుతుంటారు.అలాగే నిన్న పర్యావరణ పరిరక్షణ కోసం అగఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మరింత పచ్చదనం తొడౌతుందన్నారు.ఈ స్వచ్ఛంద సంస్థ చేపడుతున్న కార్యక్రమం అభినందనీయమని, దివ్యాంగులు విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న ఈ సంస్థలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందని,తాను కూడా సొంతంగాను,ప్రభుత్వం ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించి దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.

### నియోజకవర్ అభివృద్ధే నా లక్ష్యం ఎమ్మెల్యే శ్రీ గణేష్:

బోయిన్ పల్లి పరిధిలో ఉన్న ఆరో వార్డులో మర్రి రామ్ రెడ్డి కాలనీ,ఓల్డ్ సీతారాంపురం, పద్మశాలి కాలనీ, రామన్నకుంట చెరువు ప్రాంతాల్లోని తదితర పదిహేను కాలనీలు ఎన్నో సంవత్సరాలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,నాల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు.నిన్న కాలనీ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్.ఆయనను స్థానికులు ఆహ్వానించడంతో ఎమ్మెల్యే సమావేశానికి హాజరై వారి సమస్యలను సావధానంగా విన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన నేను మీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను హామీ ఇచ్చారు.పదిహేను కాలనీలలో వర్షం నీరు విపరీతంగా వచ్చి ముంపునకు గురవుతుండడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గమనిచిన నేను యుద్ధప్రాతిపదికన కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ తో భేటీ అయ్యి "303"కోట్ల నిధులతో మర్రి రాంరెడ్డి కాలనీతో పాటు మరికొన్ని కాలనీలు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని అధికారులకు సూచించిన్నట్లు ఆయన పేర్కొన్నారు.అలాగే గతంలో పాలకులు శిలాఫలకాలకే పరిమితమయ్యారు తప్ప ప్రజల గోడునుపట్టించుకున్న పాపన పోలేదన్నారు.వారుచేసిందల్లా కేవలం అభివృద్ధి కాగితాల మీదనే ఉంది గాని క్షేత్రస్థాయిలో లేదని ఎద్దేవా చేశారు.బి.ఆర్.ఎస్ పార్టీ నిధులు అడిగినట్లు డ్రామా చేస్తే,బిజెపి పార్టీ ఇచ్చినట్లు చేసింది తప్ప ఇక్కడ ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు.కొంతమంది లాగా నేను మాటలు చెప్పి వెళ్లిపోయే నాయకున్ని కాదు.ఎలివేటెడ్ కారిడార్ల కోసం కంటోన్మెంట్ బోర్డు నుంచి భూమిని తీసుకోవడంతో దాని పరిహారానికి చెల్లించాల్సిన 303 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి వెళ్లకుండా కంటోన్మెంట్ బోర్డుకే చెందే విధంగా సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి కృషి చేశారు.మన ముఖ్యమంత్రి గతంలో మన ప్రాంత ఎంపీగా ఉన్నప్పుడు స్థానిక సమస్యల పట్ల వారికి పూర్తి అవగాహన ఉందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణమే చేపట్టకపోతే కంటోన్మెంట్ బోర్డుకు 303 కోట్ల రూపాయలు అంశం తెరపైకి వచ్చేదా.నిధులు కంటోన్మెంట్ బోర్డుకు రావడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం,కంటోన్మెంట్ బోర్డు సీఇఓ మధుకర్ నాయక్, ఓఎస్డీ అజిత్ రెడ్డి, ఇద్దరు అధికారులు కీలక భూమిక పోషించారు.బోర్డుకు వచ్చిన 303 కోట్ల రూపాయలతో కంటోన్మెంట్ నియోజకవర్గంలో నాలాల అభివృద్ధి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ పనులకే పెద్దపీటం వేస్తున్నాం.అంచెలంచెలుగా నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించే బాధ్యత చేపట్టిన విషయం ప్రజలతో పంచుకున్నారు

ఎమ్మెల్యే.ఏ ఎమ్మెల్యే సాధారణ నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచలేరు,మన నియోజకవర్గ ప్రజల అదృష్టం మేరకు నేను అధికార పార్టీలో గెలవడంతో పాటు అధిక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం మనకి దక్కిందన్నారు.మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ నామీద ఇలాగే ఉండాలి ప్రజలను ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రంలో కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్,కాలనీల అధ్యక్షులు సంపత్ కుమార్ రెడ్డి,చెన్నకేశవులు,మాల్యాద్రి, గోపాల్ గౌడ్, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు శరత్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయం

**- 2024-25 సమగ్ర శిక్షా ఆడిట్ పూర్తి**

**- మండల విద్యాధికారి : శ్రవణ్ కుమార్**



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)**ఏరాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల వనరుల కేంద్రంలో మంగళవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 2024-25 విద్యాసంవత్సరానికి మంజూరైన పాఠశాల నిర్వహణ గ్రాంట్ల లావాదేవీల ఆడిట్ నిర్వహించారు. ఈ ఆడిట్ను హైదరాబాద్కు చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ సివిఎస్ బాలచందర్ రావు పర్యవేక్షించారు.మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రవణ్ కుమార్ ఆడిట్ ప్రక్రియను పరిశీలించి మాట్లాడుతూ, "సమగ్ర శిక్షా పథకం కింద పాఠశాల అభివృద్ధి కోసం మంజూరైన నిధుల వినియోగం పారదర్శకంగా జరుగుతోందని ఈ ఆడిట్ ద్వారా స్పష్టమవుతోంది" అని తెలిపారు. నిధులను సక్రమంగా వినియోగించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్న ప్రధానోపాధ్యాయులను ఆయన అభినందించారు.అలాగే ఆడిట్ నిర్వహణలో సహకరించిన ఉపాధ్యాయులు సత్యనారాయణ, రవికుమార్లను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోను భూమయ్య, బొలుగం శ్రీనివాస్,ఉషారాణి,సీఆర్పీలు శ్రీనివాస్,తిరుపతి,మమత, సిసిఒ చంద్రమౌళి,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### శాతవాహన యూనివర్సిటీలో

# నాగేంద్రుడికి పూజలు

కరీంనగర్, : నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలోని నాగేంద్రుని పుట్టకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాదిగా తరలివస్తున్న మహిళలు క్యూ లైన్లో వరుస క్రమంలో నాగేశ్వరున్ని దర్శించుకున్నారు. పాలు పోసి పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పచ్చని ప్రకృతిలో నెలకొని ఉన్న నాగమ్మను దర్శించుకోవడం ఆనందంగా ఉందని భక్తులు తెలిపారు.

### నవోదయలో 9, 11వ తరగతులకు

# దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి, : చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి 9, 11వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ మంగతాయారు మంగళవారం తెలిపారు. ఆసక్తిగలవారు విద్యార్థులు సెప్టెంబర్ 23లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష 07-02-2026న ఉంటుందని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రైవేట్ కళాశాలలో చేరి నష్టపోవద్దు

మానకొండూరు, : చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన శశిధర్ శర్మను మండలం ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు పచ్చిమట్ల అజయ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ మండల్ నాయకులు బోయిని వంశీకృష్ణ, ప్రశాంత్ లు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని అన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు ఐడి కార్డ్ కూడా అందిస్తామని తెలిపారు.

# మేడ్చల్లో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు**

**- ఆలయాలకు వెళ్లి మొక్కలు తీర్చుకున్న భక్తులు**

**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మండల వ్యాప్తంగా నాగుల పంచమి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఆలయాలను సందర్శించి పుట్టలో పాలు పోస్తూ తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పండితులు, భక్తులు మాట్లాడుతూ శ్రావణ మాసంలో శుక్ల పక్ష పంచమి రోజున నాగ పంచమి పండుగను భక్తులు జరుపుకుంటారని తెలిపారు.





### నాగుల పంచమి ప్రత్యేకత :

శ్రావణమాసంలో వచ్చే నాగ పంచమి రోజున నాగ దేవతలను పూజిస్తే నాగదేవత అనుగ్రహం పొందడమే కాకుండా అనేక రకాల దోషాల నుంచి విముక్తి లభిస్తుందని భక్తుల విశ్వాసం అని తెలిపారు. ముఖ్యంగా ఎవరి జాతకంలోనైనా కాలసర్ప దోషం ఉంటే నాగ పంచమి పూజను నియమ నిష్టలతో చేస్తే రాహు-కేతువుల ప్రభావం తగ్గుతుందని పండితులు చెబుతున్నారు. శివుని మెడలో ఆభరణంగా ఉండే నాగేంద్రుడిని పూజించడం హిందువుల ఆచారం. ఈ రోజున పాలు, మిరియాలు, పూలతో నాగదేవతను పూజిస్తారు. వెండి, రాగి, రాతి, చెక్క మొదలైన చేసిన నాగ పడిగెలకు భక్తులు ఆరాధిస్తుంటారు. సాక్షాత్తు పరమేశ్వరుడే "నాగపంచమి"నాడు భక్తులు ఆచరించాల్సిన విధులను పార్వతీ దేవికి వివరించినట్లు స్కాందపురాణంలో చెప్పబడింది.

### నాగపంచమి పూజాఫలం :

నియమ నిష్టలతో నాగపంచమి పూజ చేస్తే జాతకంలో ఉన్న నాగదోషం తొలగిపోతుందని, పాముల వలన కలిగే భయం కూడా తొలగిపోతుందని భక్తుల విశ్వాసం. నాగ పంచమి రోజున నాగదేవతను ఆరాధించడం వల్ల వైవాహిక జీవితంలో సమస్యలు, సంతానం కలగడంలో సమస్యల నుంచి ఉపశమనం పొందుతారని జ్యోతిష్య శాస్త్ర పండితులు చెబుతున్నారు.

# కాప్రాలో ఆగని అక్రమ షెడ్ల నిర్మాణాలు

**- అధికారుల నిర్లక్ష్యంపై నిత్యం విమర్శలు**

**- నోటీజులు సరే.. కూల్చివేతలు ఎప్పుడు.?**





**కాప్రా(ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ షెడ్ల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలపై స్థానికుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నా, పత్రికల్లో వరుస కథనాలు ప్రచురితమవుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు కనీసం స్పందించడం లేదని ప్రజలు, ప్రజా సంఘాలు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నాయి. అధికారుల బాధ్యతారాహిత్యం అక్రమార్కులకు వరంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత కొద్ది కాలంగా కాప్రా సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండానే అక్రమంగా షెడ్ల నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయి. వీటిలో కొన్ని వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తుండగా, మరికొన్ని నివాస ప్రాంతాల్లో అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే పలుమార్లు పత్రికల్లో కథనాలు ప్రచురితమవుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం "నోటీసులు ఇచ్చాం" అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప, ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి అక్రమ షెడ్లను వెంటనే తొలగించాలి కానీ అధికారుల సిబ్బంది లంచాలు తీసుకొని వాటి వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. కాప్రా కందిగూడ నుంచి యాప్రాల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే యథేచ్ఛగా బారీ షెడ్డు నిర్మాణం కొనసాగుతోంది. ఇక్కడి షెడ్డుపై అధికారులు తగిన చర్యలు తీసుకోవలంటూ ఫిర్యాదు వస్తోన్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడంలో అంతర్యమేమిటోనని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ షట్ నిర్మాణం పై జూలై 25వ తేదీన ప్రజా ప్రశ్న దినపత్రికలో కథనం వచ్చిన అధికారులు నోటీసులు ఇచ్చాం అంటూ కూల్చి వేయకుండా సెటిల్మెంట్ చేసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జనవాసాల మధ్య కమర్షియల్ వ్యవహారాలు నడుస్తున్నా కాలనీ నుంచి ఎన్ఓసీ లేకుండానే షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు తమ "వింత లీలలతో" ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన షెడ్లను తక్షణమే తొలగించాలని, అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, ఉన్నతాధికారులు ఈ అక్రమ భారీ షెడ్డు నిర్మాణంపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోని కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

కాప్రాలో విచ్చల విడిగా షెడ్ల నిర్మాణాలు

ఇది అక్రమమా.? అవినీతికి నిదర్శనమా.?

- కళ్లున్నా చూడలేని టౌన్ ప్లానింగ్ అధికారులు
- అక్రమ నిర్మాణాలను షెడ్లను కట్టడి చేయడంలో డిసి జగన్ విఫలం
- లంచాలతోనే విధులు నిర్వహిస్తున్న కాప్రా సర్కిల్ అధికారులు
- జోనల్ కమిషనర్ బాధ్యతారాహిత్యమే అవినీతి అక్రమాలకు మూలమా?
- డిప్యూటీ కమిషనర్ జగన్ స్పందించి చర్యలు తీసుకునేనా

# కార్మికుల హక్కుల కోసం రాజిలేని పోరాటాలు నిర్వహించాలి

**- ఘనంగా మంథని మున్సిపాలిటీ నాలుగవ మహాసభ.**




**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని ఫ్రెండ్స్ క్లబ్ లో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాలుగవ మహాసభను ఘనంగా నిర్వహించారు.ముందుగా సీనియర్ మున్సిపల్ కార్మికుడు వడ్లకొండ రాజయ్య జండా ఆవిష్కరణ చేశారు.మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ.. మంథని మున్సిపాలిటీ కార్మికులు స్థానికంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించుకున్నారని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాజులేని పోరాటాలు నిర్వహించారని అన్నారు.ఇదే పోరాట స్ఫూర్తితో రానున్న కాలంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై రాజి లేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రావణపల్లి వెంకటస్వామి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ పాల్గొనగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, బావు రవి, మంథని లింగయ్యలు,సహార్థ సందేశం ఇవ్వగా మున్సిపల్ కార్మికులు గడి పెళ్లి మల్లేష్,చిప్పకుర్తి చందు,సింగారపు గట్టయ్య, భాగ్య, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ బద్దిపోచమ్మ ఆలయంలో బోనాల సందడి



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయం బద్దిపోచమ్మ ఆలయం మంగళవారం భక్తుల రాకతో సందడిగా మారింది. రాజన్న దర్శనం అనంతరం భక్తులు ఆనవాయితీగా బద్దిపోచమ్మకు బోనాలు సమర్పించారు.భక్తులు స్వయంగా నైవేద్యం వండి, బోనాలను అలంకరించి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. క్యూ లైన్లలో క్రమంగా నిల్చొని అమ్మవారికి బోనం సమర్పించారు. కల్లుసాక, పట్నం వంటి ప్రత్యేక మొక్కులు చెల్లించుకొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

## ధూపదీప నైవేద్య అర్చక సంఘంపై నిరాధార ఆరోపణలను ఖండించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అర్చక బృందం.



**పెద్ద పెల్లి( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోని 6,750 మంది ధూపదీప నైవేద్య అర్చకుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరునగరి వేంకటాద్రి స్వామిపై రాష్ట్ర అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యుడు జక్కాపురం నారాయణస్వామి చేసిన ఆరోపణలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా అర్చక సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు కరీంనగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో సమావేశమైన కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల అధ్యక్షులు ఈ ఆరోపణలు నిరాధారమైనవని స్పష్టం చేశారు.ఈ నెల 14, 15, 16 తేదీలలో లోక కల్యాణార్థం, తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కొరకు ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన చండీ కుబేర పాశుపథ యాగం దిగ్విజయంగా పూర్తయిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి యాగాన్ని ప్రారంభించారు.ఇలాంటి కార్యక్రమాల విజయాలను జీర్ణించుకోలేని కొందరు అర్చక సమాఖ్య నాయకులు ఏదో విధంగా ధూపదీప నైవేద్య అర్చక సంఘంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, తెలంగాణ ధూపదీప నైవేద్య అర్చకులను "విభజించు పాలించు" సిద్ధాంతంతో విడదీయాలని ప్రయత్నిస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఎత్తుగడలు ఫలించడం లేదని ఇలా నిరాధార ఆరోపణలు చేయడం సమంజసం కాదని వారు తీవ్రంగా మండిపడ్డారు.ఈ పత్రికా ప్రకటన కార్యక్రమంలో రాష్ట్ర ధూప దీప నైవేద్య అధికార ప్రతినిధి వేగ్గళం సంతోష్ శాస్త్రి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి తిరుక్కోవల్లూరు శ్రీనివాసమూర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పరాంకుశం రమేష్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాటిమెట్ల మఠం శివప్రసాద్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు మాధవాచార్య, అలాగే వివిధ మండలాల అర్చకులు సువర్ణ రాజేందర్ శర్మ, వద్దేవరం వేణు, కూర్మామాచలం శ్రీనివాసు, కూర్మామాచలం నవీన్ కుమార్, పల్లి ప్రశాంత్, కూర్మాచలం శ్రవణ్ కుమార్, త్రిదండపాణి శ్రీనివాస్ స్వామి, రేబెల్లి సందీప్, తిరునహరి లక్ష్మీనారాయణ స్వామి, వాకులాభరణం శ్రీనివాస స్వామి, అల్లం కాశీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం.ఏ అంజత్ పాషా సోదరుడు "ఎం.ఏ. రహ్మత్" మరణించగా,భగవంత రావు నగర్ లో అకస్మాత్తుగా మరణించిన "పబ్బ అఖిల"(30) కుటుంబాలను మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట ఎస్కే పర్వేజ్, ఉమర్,రఫీ, షాహేద్,బియాబాని,అసద్, పెద్ది రాజు,పరశు రామ్,సాయి, విజయ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ కలెక్టర్లుగా పదోన్నతులు

**- హర్షం వ్యక్తం చేసిన రెవెన్యూ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి.**

**- రెవెన్యూ మంత్రిని కలిసిన రెవెన్యూ సంఘాల నేతలు.**



**పెద్దపల్లి( ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో 44 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగ సంఘాలు, జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సంఘాల నాయకులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సి సి ఎల్ ఏ %ఉ% ప్రిన్సిపల్ సెక్రటరీ రెవెన్యూ లోకేష్ కుమార్ కు, ఇతర ప్రభుత్వ పెద్దలకు పేరుపేరున రెవెన్యూ ఉద్యోగుల సంఘాల నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రెవెన్యూ శాఖ బలోపేతానికి కట్టుబడి ఉన్నాం:మంత్రి పొంగులేటి ప్రభుత్వ పరిపాలనలో కీలకమైన రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనిఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అన్ని స్థాయిలలోని రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలని ఆయన సూచించారు. అన్ని క్యాడర్ల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ పదోన్నతులు రెవెన్యూ శాఖలో ఉద్యోగుల నైతిక స్థైర్యాన్ని పెంచి, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరువ చేయడానికి దోహదపడతాయన్నారు.ప్రజాప్రభుత్వంలో పదోన్నతుల శకం:లచ్చిరెడ్డిరాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రెవెన్యూ శాఖలో పదోన్నతుల శకం మొదలైందని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రస్తుతం 44 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించిందన్నారు. ఇదే కాకుండా సీనియర్ అసిస్టెంట్ నుంచి నయాబ్ తహశీల్దార్ వరకు పదోన్నతులను కల్పించిందన్నారు. ఈ విధంగా అన్ని స్థాయిలలో పదోన్నతులను కల్పిస్తూ రెవెన్యూ శాఖను ప్రభుత్వం బలోపేతం చేస్తుందన్నారు. రాష్ట్రంలోని 10,954 గ్రామాలలో జీపీఓల నియామకం చేపడుతుందన్నారు. ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగులకే కాకుండా ప్రజలకు, రైతులకు కూడా రెవెన్యూ సేవలు సులభంగా, వేగంగా అందేలా చూస్తుందన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కె. రామక్రిష్ణ, తహసిల్దార్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు %బా%. రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి. భిక్షం, తహసీల్దార్ ల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధ, సెక్రెటరీ జనరల్ ఫూల్ సింగ్, ఫాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సు



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** బోయినిపల్లి మండలం, మల్కాపూర్ గ్రామంలో మంగళవారం ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఇప్పటివరకు గ్రామంలో 41 ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేశారు. ఇంకా 50 ఎకరాల్లో ఈ పంట సాగు చేయడానికి రైతులు ముందుకు వస్తున్నారని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మండల ఉద్యాన శాఖ అధికారి లోకేష్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు అధిక లాభాలు సాధించవచ్చని సూచించారు. పంట పెంపకం విధానం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సాంకేతిక అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# నేటి మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం వాయిదా

**- మాదిగ ఐక్య వేదిక జిల్లా కోర్ కమిటీ సభ్యులు : గుడిసె మనోజ్ కుమార్, జింక శ్రీధర్**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నేడు బుధవారం జరగవలసిన "మాదిగల ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమం అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కోర్ కమిటీ సభ్యులు గుడిసె మనోజ్ కుమార్,జింక శ్రీధర్ లు మాట్లాడుతూ నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వడ్లూరి లక్ష్మణ్, మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులకు మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ద్వారా నిర్వహించుకోబోయే కార్యక్రమం అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని,తదుపరి నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎరెల్లి నారాయణ,ఎరెల్లి భాస్కర్, కోటగళ్ల మొండయ్య, కోటగళ్ళ అనిల్, నేదూరి నాగరాజు, నేదూరి శ్రీకాంత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్**

**- తిప్పాపూర్ గోశాలలో వన మహోత్సవం**

**- మొక్కలు నాటిన ప్రభుత్వ విప్,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వన మహోత్సవాన్ని వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలలో మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోశాల ఆవరణలో కదంబ,ఇతర మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాను రాను అడవుల విస్తీర్ణం తగ్గుతుండడంతో వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, ఆక్సిజన్,పర్యావరణ ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.గ్రామాల్లోని, పట్టణాల్లోని ఖాళీ స్థలాల్లో పండ్ల,పూల మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు నాటేటప్పుడు స్తంభాల కింద, గోడల వద్ద పెట్టవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ రాజన్న ఆలయం,వేములవాడ నియోజకవర్గం,పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని,భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. వేములవాడ ఆలయం,పట్టణ అభివృద్ధి పై సీఎం ప్రత్యేక దృష్టి పెడుతున్నారని పేర్కొన్నారు. అలాగే తిప్పాపూర్ గోశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో నాలుగు అధునాతన పద్ధతిలో విశాలమైన గోశాలల నిర్మాణానికి సీఎం అధ్యక్షతన క్యాబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. వేములవాడ ఆలయానికి సంబంధించి కూడా ఆధునాతన వసతులతో గోశాల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని,దీనికి సంబంధించి స్థలం కూడా గుర్తించామని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా అటవీ శాఖ,ఇతర శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. పౌరులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వల్ల ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. కదంబ మొక్కలు దేవతా మూర్తులకు ఎంతో ప్రీతిపాత్రమైనవని వివరించారు.

### ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ కోసం కృషి: కలెక్టర్

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చేలా కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. తిప్పాపూర్ గోశాల ఆవరణలో సివిల్ వర్క్స్ కొనసాగుతున్నాయని వాటిని విప్ తో కలిసి పరిశీలించామని తెలిపారు. కోడెలకు పచ్చి గడ్డి సరఫరాలో ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

మర్రిపల్లిలో 40 ఎకరాలు, నాంపల్లిలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చి గడ్డి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెంచేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామని వివరించారు. మూడు నెలల్లో పచ్చి గడ్డి అందుబాటులోకి రానుందని వెల్లడించారు. కోడెలకు అవసరమైన పచ్చిగడ్డి ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని కాంట్రాక్టర్లపై ఆధారపడే ఇబ్బంది ఉండదని ఈ విషయంలో స్వయం సమృద్ధి సాధించామని స్పష్టం చేశారు. ఆ మేరకు డబ్బులు ఆదా అవుతాయని వెల్లడించారు. గోశాలలో ఒక్కో సమస్య ప్రణాళిక ప్రకారం పరిష్కరిస్తున్నామని తెలిపారు. మొరాదాబాద్ లోని గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చిందని గుర్తు చేశారు. తిప్పాపూర్ గోశాల కూడా ఐఎస్ఓ సర్టిఫికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈఓ రాధాబాయి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ,మున్సిపల్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్ - 18 నెలల కాలంలో హాస్టల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి**

**- 40 శాతం డైట్,200 శాతం కాస్మోటిక్స్ చార్జీల పెంపు**

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా వసతి గృహ హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** పేద విద్యార్థులకు మెరుగైన విద్య, అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా లక్ష్యంగా పని చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పిఎం ఉషా పథకం క్రింద 9 కోట్ల 20 లక్షల నిధులతో మహిళా వసతి గృహం హాస్టల్ భవనం నిర్మాణం కి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారి అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పర్యటించిన సందర్భంగా బాలికలు హాస్టల్ వసతి లేక పడుతున్న ఇబ్బందులను గమనించి సీఎం దృష్టికి తీసుకొని వెళ్ళానని అన్నారు.విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రాముఖ్యత, పేదలు చదువుకునే పాఠశాలలు ,కళాశాలలు , రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ పనిచేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం హాస్టల్ నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేసిందని అన్నారు.2005 సంవత్సరంలో అగ్రహారం డిగ్రీ కళాశాలలో సైన్స్ వింగ్ ఏర్పాటు కోసం అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు.హాస్టల్ వసతి కారణంగా ఎక్కువమంది బాలికలు ఉన్నత చదువులు చదువుకుంటారని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.రెసిడెన్షియల్ విద్యార్థులు చదువుకునే పేద పిల్లల కోసం ప్రజా ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో కామన్ డైట్ మేన్యూ ప్రవేశ పెట్టామని అన్నారు.నూతనంగా 11 వేల టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో నియమించామని అన్నారు.ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు పదోన్నతులు పారదర్శకంగా చేశామని అన్నారు.విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొని వస్తున్నామని,ఐటిఐ కళాశాలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేసుకొని అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్లుగా మారుస్తున్నామని అన్నారు. 200 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 20 నుంచి 25 ఎకరాల స్థలంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. మేడిపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసుకున్నమని అన్నారు.వేదాలకు సంబంధించిన ఆల్ ఇండియా పరీక్షలు వేములవాడ రాజన్న ఆలయంలో జరగాయని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విద్యాసంస్థలను వేములవాడ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు.

# జాతీయ హైవేలపై దాబా మాఫియా

## రాత్రి వేళల్లో దోపిడీ, ప్రజల నరక యాతన

- అధికారుల పర్యవేక్షణ లోపంతో... ఇష్టారీతిలో హెూటల్స్, దాబా ల నిర్వాహకులు
- అధిక ధరలు... నాణ్యతలేని ఆహారపదార్థాలు
- దాబాల ఆగడాలను నియంత్రించి, డ్రైవర్ల జీవనానికై అధికారులు చర్యలు తీసుకోవాలి
- పలువురు లారీ, ట్రక్కు డ్రైవర్ల డిమాండ్






**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల వెంట నడిచే వాహనాలు లారీలు, ట్రక్కులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రోజుకు వేల కిలోమీటర్లు నడిపే ప్రజలు, డ్రైవర్లకు తిండి, విశ్రాంతి కోసం హెూటల్, దాబాలు ఒకే ఒక్క ఆధారం. కానీ ఈ దాబాలు ఆశ్రయం ఇవ్వాల్సింది పోయి ప్రజలను బలవంతంగా దోచుకుంటున్నాయనే వాస్తవాలు బయటపడుతున్నాయి. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో నిత్యం నాసిరకం భోజనాలతో దోపిడీకి తెగబడ్డారు.

### నాసిరకం ఆహారం - కడుపు నిండక ముందే అనారోగ్యం

అధిక శాతం హైవే ఉన్న హెూటల్స్, దాబాలలో వండే ఆహారం నాసిరకం. పాత నూనెలు,గడువు తీరిన మసాలాలు,కుళ్ళిపోయిన చికెన్,మటన్,కూరగాయలతో వంటలు సిద్ధం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రజలకు ఇచ్చే కర్రీలో వాసన,రుచి తప్ప అన్నీ ఉంటాయి. ఈ కారణంగా చాలా మంది ప్రజలు కడుపునొప్పి, ఆహార విషబాధ(ఫుడ్ పాయిజనింగ్) వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఫిర్యాదులు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని శాఖల అధికారులకు ప్రతినెలా మామూలు వెళ్లడంతో సమస్యలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి %ఎ

### రాత్రి వేళల్లో ధరలు రెట్టింపు..

సాధారణంగా ఒక రోటీ, కూర, టిఫిన్ లు 30%-%50 రూపాయలకు దొరకాల్సింది పోయి రాత్రి 10 తర్వాత అదే 100%-%120 రూపాయలకు అమ్ముతున్నారు. టీ, కాఫీలు 40%-%50 రూపాయలకు విక్రయిస్తున్నారు. "అడిగితే గొడవపడుతున్నారు, వేరే హెూటల్లు లేదు కాబట్టి తినక తప్పదు" అని ప్రజలు వాపోతున్నారు.

### ప్రజలను, డ్రైవర్లను భయపెట్టే గ్యాంగులు..

కొన్ని హెూటల్స్, దాబాల వద్ద మద్యం అక్రమంగా అమ్మకం జరుగుతోంది. మద్యం తాగిన గ్యాంగులు ప్రజలు, డ్రైవర్లపై దాడులు చేసి డబ్బు దోచుకునే ఘటనలు కూడా తరచూ జరుగుతున్నాయి. జాతీయ రహదారుల మార్గాల్లోని కొన్ని దాబాలలో ఇటీవలి కాలంలో ఇటువంటి దాడులు నమోదయ్యాయి.

### భయపెట్టిన దాబా గ్యాంగ్..

ఇటీవల కామారెడ్డి జిల్లాలో ఉన్న ఒక హైవే దాబాలో ఓ లారీ డ్రైవర్ కు భోజనం చేసిన తర్వాత 500 రూపాయల బిల్లు పెట్టారు. అతను ధరలు ఎక్కువ అని అడగగానే 4%-%5 మంది దాడి చేసి డబ్బు లాక్కున్న ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

### ప్రభుత్వం, పోలీసుల నిర్లక్ష్యం..

హైవే పోలీసుల తనిఖీలు లేకపోవడంతో హెూటల్లు, దాబాలు ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయి. ఆహార భద్రతా విభాగం కూడా తనిఖీలు చేయకపోవడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫుడ్ ఇన్స్పెక్టర్లకు పోలీసులకు హైవేలలో నిర్వహిస్తున్న హెూటల్స్ దాబాలపై కఠినంగా వ్యవహరించి ప్రజలు దోపిడీని ఆపాలని కోరుతున్నారు.

# రోడ్ల వ్యవస్థ అత్యంత అధ్వాన్న పరిస్థితి

- మంథని రెవిన్యూ డివిజన్లో ప్రయాణం నరకం
- ప్రజల అసౌకర్యానికి కారకులు ఎవరు.?
- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు



**మంథని ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)** మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న రోడ్డు రవాణా రహదారులు చిన్న వర్షాలకే అస్తవ్యస్తంగా మారి ప్రజలకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తోంది. మంథని డివిజన్ కు వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజల అవసరాల నిమిత్తము వారి దగ్గర ఉన్న వాహనాలు వస్తే మళ్లీ సురక్షితంగా గ్రామాలకు వెళ్లాలంటే మల్లి తిరిగి అనేక ఇబ్బందులు పడవలసి వస్తుంది. మనిషి జీవితానికి కాల పరిమితి ఎంతోకొంత ఉంటుంది. ఎప్పుడో ఒకసారి చుక్క తెగిపడ్డట్టు రోడ్లను ప్రభుత్వాలు మంజూరు చేస్తే వేసిన ఐదు, ఆరు సంవత్సరాలకే రోడ్ల వ్యవస్థ అద్వాన్నంగా మారి ప్రజల జీవన స్థితిగతులను దెబ్బతీస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రవాణా సౌకర్యము ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అనే విధంగా ఉంటుంది పేరుకు స్థానిక మంత్రి ఉన్న రోడ్లు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారులు అనేవి గ్రామాల, నుండి మండలాలకు సంపూర్ణ అభివృద్ధికి దోహదపడే అంశాలుగా ఉండాలి. నది పరివాహ ప్రాంతాలలో ఉన్న గ్రామాలలో ప్రభుత్వాలు ఇసుక టెండర్లు పెట్టి ఊర్లోళ్ళతో లారీలు రోడ్లపై వెళ్తుంటే రోడ్లు గుంతల మయంగా మారి ఎందరియో ప్రాణాలు పోతున్నాయి. ప్రయాణించడానికి అనేక ఇబ్బందులతో ప్రజలు బ్రతుకు జీవుడని కాలాన్ని వెళ్లబుచ్చుతుంటే రోడ్ల పరిస్థితిని పట్టించుకునే నాధుడే కరువైపోయాడు. రోడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్లకు అప్పచెప్పినప్పుడు అట్టి నిర్మాణ పనులను అత్యంత నాసిరకంగా వేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడి ఎంతోమంది ప్రజల చావులకు కారణమవుతున్న బడా బాబులకు అధికారులు వత్తాసు పలుకుతున్నారా.? వారి దగ్గర అమ్యామాలు తీసుకుంటున్నారా.? అని ప్రజలు బహటంగా విమర్శిస్తున్నారు. ఇట్టి విషయాలను ప్రభుత్వంలో ఉన్న అధికారులు తనిఖీ చేసే అధికార యంత్రాంగం కరువైందా.?

ప్రజల పన్నులతో ప్రభుత్వ ఖజానాకు వచ్చే ఆదాయం బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని అక్రమంగా డబ్బు సంపాదనపై ఉన్న శ్రద్ధ అధికారులకు పాలకులకు ప్రజల శ్రేయస్సుపై లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం రోడ్లు రహదారుల విషయంలో ప్రత్యేక చొరవ చూపి నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా పనులను చేపట్టి ప్రభుత్వ ఖజానాను దుబారా కాకుండా చూసే బాధ్యత ప్రజల పైన అధికారుల పైన ఎంతగానో ఉంటుంది. కాంట్రాక్టర్ నాసిరకంగా వేసి ప్రజాప్రతినిధులను అధికారులను మెయింటెన్ చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కమిషన్కు కక్కుర్తి పడి పాలకులు అధికారులు ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అవినీతికి పాల్పడుతున్న అధికారులపై ప్రత్యేక దృష్టి సాధించి చర్యలు తీసుకొని అభివృద్ధిని కుంటూ పడకుండా చెయ్యాలని అధికారులకు కలెక్టర్ కు, ప్రజాపతినిధులకు సామాన్య ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.



## అలాంటి సమయంలో యుద్ధాన్ని ఎందుకు ఆపారు.?

### - లోక్‌సభలో ప్రశ్నించిన ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) శత్రువులు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితుల్లో యుద్ధాన్ని ఎందుకు నిలిపివేశారో చెప్పాలని వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో చర్చ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాయకత్వం అంటే కేవలం క్రెడిట్ తీసుకోవడం మాత్రమే కాదని, బాధ్యత కూడా ఉండాలని అన్నారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ ప్రకటనను అమెరికా అధ్యక్షుడు చేయడం ప్రధానమంత్రి మోదీ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆమె విమర్శించారు. జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, సోనియా గాంధీ గురించి అమిత్ షా మాట్లాడారని, కానీ అకస్మాత్తుగా యుద్ధాన్ని ఎందుకు ఆపారో చెప్పడం లేదని ప్రశ్నించారు.

దేశ చరిత్రలో యుద్ధాన్ని ఆపడం మొదటిసారి అయితే, దానిని అమెరికా అధ్యక్షుడు ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు. బైసరన్ వ్యాలీకి వేలాది మంది వస్తారనే విషయం ప్రభుత్వానికి తెలియదా? అని ఆమె నిలదీశారు. పాకిస్థాన్ ఇంతటి దారుణానికి పాల్పడుతుందని మన నిఘా వర్గాలు ఎందుకు గుర్తించలేకపోయాయని ప్రశ్నించారు. మన ప్రభుత్వం, నిఘా సంస్థల వైఫల్యమే దాడికి కారణమని, దీనికి బాధ్యత వహించేది ఎవరని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతం గురించి మాట్లాడేవారు ప్రస్తుతం జరుగుతున్న ఘటనలపై ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారు.

## 22 మంది చిన్నారుల బాధ్యత స్వీకరించిన రాహుల్ గాంధీ

### - తల్లిదండ్రులు, కుటుంబాలను కోల్పోయిన చిన్నారులు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పెద్ద మనసు చాటుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతల కారణంగా అనాథలుగా మారిన 22 మంది చిన్నారుల ఆలన పాలన స్వీకరించేందుకు రాహుల్ గాంధీ ముందుకొచ్చారు. ఈ 22 మంది చిన్నారులు జమ్ము కశ్మీర్ లోని పూంఛ్ జిల్లాకు చెందినవారు. రాహుల్ గాంధీ ఇటీవల సరిహద్దు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా, పూంఛ్ ప్రాంతంలో తల్లిదండ్రులను, కుటుంబాలను కోల్పోయిన చిన్నారుల జాబితాను తనకు ఇవ్వాలని కాంగ్రెస్ శ్రేణులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో, జమ్ము కశ్మీర్ కాంగ్రెస్ చీఫ్ హమీద్ 22 మంది చిన్నారులతో కూడిన జాబితాను రూపొందించి రాహుల్ గాంధీకి అందజేశారు. ఇక ఆ చిన్నారుల బాధ్యతను రాహుల్ గాంధీయే చూసుకుంటారని, వారికి గ్రాడ్యుయేషన్ వరకు విద్య, వైద్యం, ఇతర ఖర్చులన్నీ రాహుల్ భరిస్తారని హమీద్ వివరించారు. త్వరలోనే ఈ చిన్నారులకు తొలి విడత సాయం అందజేస్తామని చెప్పారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం చేస్తోంది

### - మాజీ మంత్రి తలసాని



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కామారెడ్డి డిక్లరేషన్‌ను ఎలా అమలు చేస్తారని అప్పుడే తాము ప్రశ్నిస్తే, తమ వ్యూహాలు తమకు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు బదులిచ్చారని బీఆర్ఎస్ సీనియర్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకాలను ప్రజలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

ఇప్పుడు రిజర్వేషన్ల అంశాన్ని బీజేపీ, బీఆర్ఎస్ మీదకు నెడుతున్నారని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ పదవుల విషయంలో బీసీలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ తరఫున రాష్ట్రపతిని కలిసి 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని కోరుతామని తెలిపారు. అధికార యంత్రాంగంలోనూ కీలకమైన స్థానాలను ఒక అగ్రవర్ణం వారికే ఇచ్చారని ఆరోపించారు. కార్పొరేషన్ పదవుల్లో బీసీలకు సగం పదవులు కేటాయించాలని ఆయన అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588